VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A, New Zealand)
QUALITY SERVICE SINCE 1997
EDUCATION IN AUSTRALIA
AAERI MEMBER
QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20, INDIA
91(40) 27628104, 27674007
victoria.ashoknagar@gmail.com
www.victoriaoverseas.com


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక


MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 330, పేజీలు - 08

శనివారం, మార్చి 16, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ప్రజా ప్రశ్న'కు సంబంధం లేదు

**వసూళ్ళకు పాల్పడుతున్న ఆ రిపోర్టను గతంలో తొలిగించిన యాజమాన్యం**

**- ఇలాంటి సంఘటనలను సహించేది లేదన్న యజమాన్యం**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ రిపోర్టర్ పై కేసు నమోదైన సంగతి తెలిసింది, ఆ రిపోర్టర్ కు ప్రజాప్రశ్న యజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదని గతంలోనే ఈ రిపోర్టర్ ప్రజా ప్రశ్న వపత్రికలో మానివేసి మరి వేరే పత్రికలో చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో కొంతమంది రిపోర్టర్లు ప్రజాప్రశ్న దినపత్రిక పేరు చెప్పి అక్రమాలకు అవినీతికి వసూళ్లకు పాల్పడుతున్నట్టు వాళ్లకు యజమాన్యానికి ఎలాంటి సంబంధం లేదని ఎడిటర్ తెలిపారు. ఇలా పత్రిక పేరు చెప్పి వసూలు చేసే వాళ్ళు ఎవరైనా ఉంటే యజమాన్యం దృష్టికి తీసుకురావాలని ఎడిటర్ కోరారు.

# సెంచరీ కొట్టిన రేవంత్



## - సిక్సలు ఎన్ని? ఫోర్‌లెన్ని?

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించారు. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారీగా జనం రావడంతో దీన్ని జిల్లాలకు విస్తరించారు. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళ్లు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. అంతేనా ప్రగతి భవన్‌కు జ్యోతిరావ్‌పూలే భవన్‌గా నామకరణం చేశారు. అక్కడే భట్టివిక్రమార్కకు అధికారిక నివాస భవనాలు కేటాయించారు. అక్కడి నుంచి మొదలైన సంచలన నిర్ణయాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

### ఆరు గ్యారంటీలపైనే ఫోకస్

కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా ఆ పార్టీ ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టో. ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాయి. ఈ హామీలను అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజలకు మాట ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపైనే దృష్టి పెట్టింది రేవంత్ సర్కారు.

### మహాలక్ష్మితో మొదలు

ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచింది. మొదటిది మహలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. మహిళలంతా ఆటోలు ఇతర రవాణా సర్వీసులు ఎక్కడం మానేశారు. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.

6లో ▶

# ఎన్నికల బాండ్ల భారీ స్కాం

## - బీజేపీ బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ చేయాలన్న కాంగ్రెస్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సార్వత్రిక ఎన్నికల ముందు దేశంలో ఎన్నికల బాండ్ల అంశం పెను సంచలనంగా మారింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా-ఎస్‌బీఐ ఇచ్చిన వివరాలను కేంద్ర ఎన్నికల సంఘం బయటపెట్టడంతో దేశంలో పెను దుమారం రేగుతోంది. అత్యధికంగా అధికార బీజేపీకి ఎన్నికల బాండ్ల ద్వారా విరాళాలు రావడంతో తీవ్ర వివాదానికి దారి తీసింది. ఈ నేపథ్యంలోనే బీజేపీపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్ర ఎన్నికల సంఘం బయటపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బీజేపీ అనుసరిస్తున్న అవినీతి వ్యూహాలను బహిర్గతం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ మండిపడింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో సంభవించిన అతిపెద్ద కుంభకోణం అని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. అప్పటివరకు బీజేపీకి చెందిన బ్యాంకు ఖాతాలను నిలిపివేయాలని కోరింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. అవినీతికి చేయం, చేయనియ్యం అంటూ ప్రధాని నరేంద్ర మోదీ చెబుతారు కానీ ఎన్నికల బాండ్ల పేరుతో బీజేపీ నిధులను ఎలా సేకరిస్తోంది అనే విషయం సుప్రీంకోర్టు బయటపెట్టిందని పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా బీజేపీ 50 శాతం విరాళాలు

6లో ▶

## కాంగ్రెస్, బీజేపీల కుట్రే

### - నేడు రాష్ట్ర వ్యాప్త నిరసనలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్, బీజేపీల రాజకీయ కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. కవిత అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం, అనైతికమని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు, ఎమ్మెల్యేలతో కలిసి ఆయన శుక్రవారం రాత్రి మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా శని, ఆదివారం కోర్టుకు సెలవు ఉంటుందని తెలిసి పథకం ప్రకారమే కవితను శుక్రవారం అరెస్ట్ చేశారన్నారు. రాజకీయ దురుద్దేశంతో తమపై బురద జల్లాలని రాజకీయంగా తమను దెబ్బతీయాలనే ఒక పథకం ప్రకారం కుట్రతో కవితను బీజేపీ అరెస్టు చేయించిందని హరీశ్ రావు ఆరోపించారు. ఈ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ అరెస్టుపై ఇప్పటికే కేంద్రమంత్రి సహా బీజేపీ నాయకులు చాలా సార్లు ప్రకటనలు చేశారని హరీశ్‌రావు గుర్తు చేశారు. నేడు పార్లమెంటు ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని ఈసీ ప్రకటన ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం కవితను అరెస్టు చేయడం బీఆర్ఎస్ పార్టీని, కేసీఆర్‌ను నైతికంగా దెబ్బతీసే ప్రయత్నమని హరీశ్ రావు ఆరోపించారు. తమను డీమోరలైజ్ చేసి ఈ ఎన్నికల్లో రాజకీయంగా లబ్ధి పొందాలని బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్రలు పన్నుతున్నాయని హరీశ్ రావు మండిపడ్డారు.
బీఆర్ఎస్ ఉద్యమాల పార్టీ అని చెప్పిన హరీశ్‌రావు తమకు అరెస్టులు, వేధింపులు, కుట్రలు కొత్తేమీ కాదన్నారు. ఇలాంటి ఎన్నో కుట్రలు, అక్రమ కేసులు,

6లో ▶

# మల్కాజిగిరిలో మోదీ రోడ్ షో



**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. పదిరోజుల వ్యవధిలోనే మరోసారి తెలంగాణకు వచ్చిన ప్రధాని మోడీ శుక్రవారం నుంచి మూడురోజుల పాటు ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. రాష్ట్రానికి విచ్చేసిన మోడీకి బీజేపీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ఇటీవల మరికొంతమంది బీజేపీ పార్లమెంట్ అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో ప్రధాని మోడీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. శుక్రవారం సాయంత్రం కేరళ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు ప్రధాని మోడీ. అక్కడ నుంచి నేరుగా రోడ్డు మార్గంలో మల్కాజిగిరి చేరుకున్నారు. ఈ నియోజకవర్గ పరిధిలో బీజేపీ విజయాన్ని కాంక్షిస్తూ మోడీ రోడ్షో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్సహా పలువరు బీజేపీ నేతలు పాల్గొన్నారు. మీర్జాలగూడ నుంచి మల్కాజిగిరి క్రాస్

6లో ▶

# ఆ మూడు హామీలతో జగన్ గెలుపు

## - హామీలిస్తే జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరా.?



అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. అధికార వైసీపీని ఢీ కొట్టడానికి మిగిలిన అన్ని పార్టీలు ఏకం అవుతున్న పరిస్థితి రాష్ట్రంలో కనిపిస్తోంది. టీడీపీ,జనసేన పార్టీలతో బీజేపీ జతకట్టగా , కాంగ్రెస్ పార్టీలో చేరిన షర్మిల అన్న ఓటమే లక్ష్యంగా పావులు కదుపుతుంది. దీంతో ఏపీలో రాజకీయ పార్టీలన్నీ కూడా జగన్ టార్గెట్‌గా పని చేస్తున్నాయి. మరోవైపు ఎంతమంది కలిసి వచ్చినా గెలుపు తమదే అని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు మంచి చేశాము కాబట్టే తమకు ఓటు వేయమని ప్రజలను కోరుతున్నామని జగన్ చెబుతున్నారు. మెజారిటీ హామీలను అమలు చేశాము కాబట్టే తమ పార్టీకే ఓట్లు పడతాయని వైసీపీ భావిస్తోంది. వాస్తవ పరిస్థితిని ఓసారి పరిశీలిస్తే.. పేద, మధ్యతరగతి ప్రజలు మళ్లీ జగన్ పాలన కావాలని కోరుకుంటున్నారు. ఇదే సమయంలో ఉద్యోగులు, వ్యాపారుల్లో వైసీపీ ప్రభుత్వంపై కొంత వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఉత్తరాంధ్ర, రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు వైసీపీకి అనుకూలంగా ఉండగా ,మిగిలిన జిల్లాలు కూటమికి అనుకూలంగా కనిపిస్తున్నాయి. అయితే సీఎం జగన్ మూడు కీలక అంశాలపై ప్రజలకు హామీ ఇస్తే వైసీపీ గెలుపును ఎవరూ ఆపలేరని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏపీలో రైతుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఇప్పటికే రైతులకు జగన్ సర్కార్ పలు పథకాలను అందిస్తోంది. వీటితో పాటు , పంటలకు మద్దతు ధర,పంట రాయితీ, రుణమాఫీపై భరోసా కల్పిస్తే జగన్ పార్టీకి రైతులు అండగా నిలిచే అవకాశం

6లో ▶

# కల్వకుంట్ల కవిత అరెస్ట్

## -ఢిల్లీ లిక్కర్ కేసులో సంచలనం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాం కేసులో తీవ్ర స్థాయిలో ఆరోపణలు ఎదుర్కొంటుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై శుక్రవారం మధ్యాహ్నం నుంచి సోదాలు నిర్వహించిన ఈడీ, ఐటీ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితకు ఈడీ అధికారులు అరెస్ట్ నోటీసులు ఇచ్చారు. అయితే సోదాల్లో భాగంగా కవిత నుంచి



సుమారు 16 మొబైల్ ఫోన్లను అధికారులు సీజ్ చేసినట్టు సమాచారం. లిక్కర్ స్కాంకు సంబంధించి ఆమె వాంగ్మాలాన్ని రికార్డు చేసినట్టు తెలుస్తోంది.

6లో ▶

# జగనన్న ఇంతగా దిగజారుతాడని అనుకోలేదు

## - ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

- వివేకా వర్ధంతి సందర్భంగా కడపలో సంస్మరణ సభ
- బాబాయ్ ను చంపిన వారికి ఇంత వరకు శిక్ష పడలేదని ఆవేదన
- తోబుట్టువుల కోసం జగన్ ఏం చేశారని ప్రశ్న



**కడప (ప్రశ్న న్యూస్)** వైఎస్ వివేకా హత్య కేసులో హంతకులు ఎవరో కాదని బంధువులే అని సాక్ష్యాలు వేలెత్తి చూపుతున్నాయని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. మాజీ మంత్రి వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో శుక్రవారం నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. 'అన్నా అని

6లో ▶

# రాష్ట్ర యువత ఆశలు చంపేశారు

## - ఏపీపీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందన్న చంద్రబాబు

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీ ప్రభుత్వం రాష్ట్ర యువతను మోసం చేసి వారి ఆశలు చంపేసిందని టీడీపీ అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీపీఎస్సీలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తమ హయాంలో నిజాయతీ గల వ్యక్తులను ఛైర్మన్ గా నియమించామని ఇప్పుడు ఏపీపీఎస్సీ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిపోయిందని మండిపడ్డారు. 'ప్రజా సేవ చేయాలని ఎంతో మంది యువత కలలు కంటారు. అందులో భాగంగానే గ్రూప్స్ పరీక్షలను ఎంచుకుంటారు. జగన్ సర్కారు ఏపీపీఎస్సీ ఉద్యోగాలను అమ్మకానికి పెట్టింది. రెండో వాల్యుయేషన్ జరగలేదని కోర్టునే తప్పుదోవ పట్టించేందుకు యత్నించారు. నీతి నిజాయతీ ఉన్న వ్యక్తిని కమిషన్ ఛైర్మన్ గా నియమించాలి. ఆలిండియా సర్వీసులు ఎంత ముఖ్యమో స్టేట్

6లో ▶



# వారిద్దరూ నాకు రెండు కళ్లు

## - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భారత్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకురాలు, శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అరెస్ట్ వ్యవహారంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడానికి కొన్ని గంటల ముందు చోటు చేసుకున్న ఈ పరిణామం.. తెలంగాణలో దుమారం రేపుతోంది. మరోవంక- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై విమర్శనాస్త్రాలను ఎక్కుపెట్టారు. ఏకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సవాల్ విసిరారు. హైదరాబాద్

6లో ▶



# ఎలక్టోరల్ బాండ్ల గుట్టు విప్పిన ఈసీ

## - సంచలనం రేపుతున్న డేటా









**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** సుప్రీంకోర్టు సంచలన తీర్పు మేరకు తొలిసారిగా కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఈ డేటాను ఈసీకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమర్పించగా ఆ వివరాలను ఎన్నికల సంఘం తమ వెబ్ సైట్‌లో అధికారికంగా ప్రకటించింది. రెండు భాగాలుగా ప్రకటించిన 337 పేజీల డేటా ఆధారంగా 2019 ఏప్రిల్ నుంచి 2024 జనవరి వరకూ 11వేల 671కోట్ల రూపాయల విలువైన ఎన్నికల బాండ్లను వివిధ సంస్థలు, వ్యక్తులు కొనుగోలు చేశాయి. ఏ కంపెనీ ఏ రాజకీయపార్టీకి ఎంత విరాళాలు ఇచ్చింది అనే విషయాన్ని ఈసీ వెల్లడించకపోయినా ఏ కంపెనీ ఎన్ని కోట్ల డబ్బులు పార్టీల కోసం ఇస్తున్నాయో ఓ క్లారిటీ వచ్చింది.

### పార్టీల వారీగా లెక్కలు చూస్తే

జాతీయ పార్టీలైన బీజేపీకి అత్యధికంగా రూ.6,061కోట్లు, కాంగ్రెస్ కోసం రూ.1,422 కోట్ల రూపాయల బాండ్లు కొనుగోలు చేశారు. కాంగ్రెస్ కంటే ఎక్కువగా తృణమూల్ కోసం రూ.1,610 కోట్ల విలువైన బాండ్లు కొనుగోలు చేశారు.

### తెలుగు రాష్ట్రాల్లోని పార్టీల విషయానికి వస్తే

వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ ఏపీలో ఎన్నికల బాండ్ల విరాళాల్లో మొదటి స్థానంలో నిలిచింది. ఆపార్టీకి ఇప్పటివరకూ 337కోట్ల రూపాయలు అధికారికంగా అందాయి. రూ.219కోట్లతో రెండోస్థానంలో టీడీపీ, రూ.21కోట్ల రూపాయల విరాళాలు పొంది జనసేన మూడోస్థానంలో ఉన్నాయి. తెలంగాణలో బీఆర్ఎస్ కు రూ.1,215 కోట్ల విరాళాలు అందాయి.

### పార్టీలకు విరాళాలు కంపెనీలు

బాండ్లను కొనుగోలు చేసిన కంపెనీల్లో స్టీల్ పారిశ్రామిక దిగ్గజం లక్ష్మీ మిత్తల్ నుంచి బిలియనీర్ సునీల్ భారతీ మిత్తల్, అనిల్ అగర్వాల్, ఐటీసీ, మహీంద్ర అండ్ మహీంద్ర, తెలుగు రాష్ట్రాల నుంచి ఎదిగిన మేఘా ఇంజినీరింగ్, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లాంటి కంపెనీలు ఉన్నాయి. ఇక్కడో ఇంకో సీరియస్ విషయం ఏంటంటే అసలు అంతగా పేరులేని ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ అనే సంస్థ దేశంలోనే అత్యధికంగా 1,368కోట్ల రూపాయలు విరాళాలను పొలిటికల్ పార్టీలకు బాండ్ల రూపంలో కొనిపెట్టింది. ఇంతకీ ఈ కంపెనీ వివరాలు ఏంటనేది ఎవరికీ తెలియదు. ఇదో డొల్ల కంపెనీ అనే అనుమానాలతో 2022 మార్చి నుంచి ఈడీ రైడ్స్ కూడా జరుగుతున్నాయి దీని మీద. సో ఈ కంపెనీ 1368కోట్ల రూపాయలు ఏ పార్టీకి ఇచ్చింది ప్రస్తుతానికైతే సీక్రెట్. ఇప్పటి వరకు ప్రకటించిన డేటాలో ఉన్న కొన్ని కంపెనీలు పాకిస్థాన్ బేస్డ్‌గా నడుస్తున్నాయేన చర్చ సాగుతోంది. ఆ కంపెనీలకు సంబంధించిన పూర్తి వివరాలు మాత్రం తెలియడం లేదు. మరోవైపు యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రూ.162 కోట్లు, స్టీల్ టైకూన్ లక్ష్మీ మిత్తల్ సొంతంగా రూ.35 కోట్లు, ఆయన కంపెనీలు మరో రూ.247 కోట్ల విలువైన బాండ్లు కొన్నాయి. జిందాల్ స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్: రూ.123 కోట్లు. బిర్లా కార్బన్ ఇండియా: రూ.105 కోట్ల రూపాయల బాండ్ల కొనుగోలు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో పేరు పొందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ రాజకీయ పార్టీలకు రూ.966 కోట్ల విరాళం ఇచ్చింది. షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ఈ ఏడాది జనవరి 11వ తేదీన ఒక్క రోజే రూ.కోటి విలువైన 40 బాండ్లను కొనుగోలు చేసి రూ.40 కోట్ల విరాళం ఇచ్చింది.

### మరికొన్ని తెలుగు కంపెనీల వివరాలు

- డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ లిమిటెడ్: రూ.80 కోట్లు
- హెటిరో గ్రూప్: రూ.60 కోట్లు'
- నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్: రూ.55 కోట్లు
- దివీస్ లేబొరేటరీస్ లిమిటెడ్: రూ.55 కోట్లు
- అరబిందో ఫార్మా లిమిటెడ్: రూ.50 కోట్లు
- రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.45 కోట్లు
- మైహోం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ప్రైవేట్ లిమిటెడ్: రూ.25 కోట్లు
- భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్: రూ.10 కోట్లు
- శ్రీచైతన్య స్టూడెంట్స్ మేనేజ్‌మెంట్: రూ.6 కోట్లు

# ఆయన కళ్ళు.. ఇద్దరికి వెలుగులు

## - మరణించినా చూపు సజీవం

## -నేత్రదానం చేసిన కల్వచర్ల నివాసి కురుమల్ల భూమయ్య



**మంథని (ప్రశ్న న్యూస్ )** మరణించినా ఆయన చూపు మాత్రం సజీవంగానే ఉంది. %రా%మరో ఇద్దరి అంధులకు వెలుగులు ప్రసాదించి, ఈ లోకాన్ని ఆ కళ్ళు చూస్తూనే ఉన్నాయి. కమాన్ పూర్ మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన కురుమల్ల భూమయ్య(52) అనే నిరుపేద కూలి అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందాడు. భూమయ్య నేత్రాలను దానం చేస్తే మరో ఇద్దరికి చూపును ప్రసాదించినట్లు అవుతుందని, మృతుని కుటుంబ సభ్యులకు కమాన్ పూర్ మాజీ జెడ్పీటిసి గంట వెంకటరమణ రెడ్డి అవగాహన కల్పించగా, మృతుని భార్య లక్ష్మీ, కుమారుడు, కోడలు కుమార్-సింధు, కూతురు, అల్లుడు స్వరూప-తిరుపతి, సోదరుడు రాజయ్య అంగీకారాన్ని తెలిపారు. దింతో సదాశయ ఫౌండేషన్ సలహాదారులు నూక రమేష్ ఆధ్వర్యంలో భూమయ్య నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా సేకరించి హైదరాబాద్ కు తరలించారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించిన మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డితోపాటు స్పందించిన నేత్రదాత కుటుంబాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి భీష్మాచారి, జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, సలహాదారులు సానా రామకృష్ణ రెడ్డి, నూక రమేష్, ప్రతినిధులు చంద్రమౌళి, మారెల్లి రాజిరెడ్డి, కవిత, ఆనంతరాములు, కమాన్ పూర్ లైన్స్ క్లబ్ కార్యదర్శి నల్లవెల్లి శంకర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# సుందిల్ల గ్రామంలో సి సి రోడ్ల పనులు ప్రారంభించిన రామగిరి ఎంపీపీ ఆరేల్లి కొమురయ్య దేవక్క



**మంథని( ప్రశ్న న్యూస్)** రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో సి సి రోడ్ నిర్మాణ పనులకు సుందిల్ల సీనియర్ కాంగ్రెస్ నాయకులు గర్రెపెల్లి ప్రవీణ్ గౌడ్, ముస్కుల నరేందర్ రెడ్డితో కలిసి



ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ ప్రారంభించారు మంత్రి చొరవతో మంజూరైన నిధులతో రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో సి సి రోడ్ నిర్మాణానికి రామగిరి మండల ఎంపిపి అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్,మండల కన్వనర్ పెర మహేశ్వర్ రావు గ్రామ ఎం పి టి సి జనగామ బుచ్చి బాబు,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ క్రిష్ణ స్వామి,భూమి పూజ చేసి కొబ్బరి కాయలు కొట్టి పనులు ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మంథని నియోజక వర్గం లోని అన్ని గ్రామాల అభివృద్ధికీ మంత్రి శ్రీధర్ బాబు ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామగిరి మండల కన్వీనర్ పేరాల మహేశ్వర రావు,ఎం పి టి సి జనగామ బుచ్చి బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ కృషన్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం సది, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు ఈగ ప్రశాంత్,మాజీ సర్పంచ్ లు గోపాలరెడ్డి,స్వామి,మాజీ ఉప సర్పంచ్ సమ్మయ్య,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు రవి, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మన్యశ్రీ కాన్సీరామ్ 90వ జయంతి



**మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్)** హత్నూర మండలం లోని ఎల్లమ్మ గూడెం గ్రామంలో తెలంగాణ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సిరాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు మండల సలహాదారులు ఎర్ర యాదగిరి. మాట్లాడుతూ బహుజన మాహాత్ముల బాటలో నడిచిన మరో మహానుభావుడు, భారతదేశ చరిత్రలో మరో చారిత్రక మలుపు తిప్పిన మరో గొప్ప నాయకులు మాన్యశ్రీ కాన్షిరాం. బహుజన లోకం ఒక్కటైతే రాజ్యాధికారం అనివార్యం అని బహుజన సమాజ్ పార్టీ స్థాపన ద్వారా నిరూపంచిన ఏకైక వ్యక్తి కాన్షిరాం. 1934 మార్చి 15 న పంజాబ్ రాష్ట్రం రోపడ్ జిల్లా కావాస్పూర్ గ్రామం బిషన్ సింగ్ కౌర్, హరిసింగ్ తేజ్ సింగ్ దంపతులకు జన్మించారు కాన్షిరాం. బి.ఎస్సి వరకు చదివిన ఆయన.. వృత్తి రీత్యా పూనా రక్షణ శాఖలో శాస్త్రవేత్త గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో అంబేద్కర్ జయంతి సెలవు ప్రకటన కోసం 1965 లో ఆందోళనతో, మొదటి సారి ఉద్యమ జీవితం ప్రారంభించారు. అని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు. సందీప్.రామ్ చరణ్. జైరామ్.గోపీచంద్. ప్రతిప్.కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నియమాలు తప్పక పాటించాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం అదనపుకలెక్టర్వెంకటేశ్వర్లు ,సిద్దిపేట అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ లతో కలిసి లు,నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పార్ల మెంట్ ఎన్నికలు షెడ్యూల్ రనుండడం తో నోడల్ అధికారులు కచ్చితంగా ఎన్నికల సంఘం నియమాలు తప్పక పాటించాలన్నారు.ఎన్నికల నియమాలు అమలులోకి వచ్చిన 24 గంటలు,48 గంటలు,72 గంటల్లో అధికారులు చేయవలసిన విధులను వివరించారు.పోలింగ్ కేంద్రాల గుర్తింపు ,ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ పార్టీల నాయకుల పోటో లు, రాజకీయ పార్టీలు గుర్తింపు చిహ్నాలు, ఉండకుండా చూడాలన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఎలాంటి రాజకీయ పార్టీల ,నాయకుల ఫ్లెక్సీలు, బోర్డ్ లు, బ్యానర్లు, గోడ రాతలు, రాజకీయ పార్టీల జెండాలు ,లేకుండా జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వివరాలు, హెూం ఓటింగ్ , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ రోజు, కౌంటింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓపద్మశ్రీ, ఏఆర్వోలు ,ఆర్డీవోలు ,తహసిల్దార్లు ,ఎలక్షన్ సూపర్డెంట్ హర్దీప్ సింగ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# మంత్రిశ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని( ప్రశ్నన్యూస్ )** ముత్తారం మండలంలోని వివిధ గ్రామాలకు ఎంఎన్ఆర్జిఎస్ నిధుల కింద మండలంలో వివిధ గ్రామాలకు దాదాపు 1 కోటి 40 లక్షలు నిధులు మంజూరు చేసిన ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహార శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము

1. అడవి శ్రీరాంపూర్ 12 లక్షలు
2. హరిపురం 5 లక్షలు
3. కేశనపల్లి 60 లక్షలు
4. ఖమ్మం పెల్లి 5 లక్షలు
5. మైదం బండ5 లక్షలు
6. ఓడేడు 16 లక్షలు
7. లక్కారం 5 లక్షలు
8. పారుపల్లి 30 లక్షలు

పైన తెలిపిన గ్రామంలో సిసి రోడ్లకు నిధుల ముంజూరు చేసిన మా ప్రియతమ నాయకులు మంత్రికి మండల కాంగ్రెస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము

# కృషి హైస్కూల్‌లో ఘనంగా 15వ వార్షికోత్సవ వేడుకలు



**కుత్బుల్లాపూర్ (ప్రశ్న న్యూస్)** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సురారం కాలనీ రామ్ లీల మైదానంలో గురువారం సాయంత్రం కృషి హై స్కూల్ 15వ వార్షికోత్సవ వేడుకలను కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సురారం సిఐ వేంకటేశం, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డిలు ముఖ్య అథితులుగా హాజరయ్యారు. కృషి హైస్కూల్, కృషి గ్రీన్ హిల్స్ బ్రాంచ్ పాఠశాలల పిల్లలు తమ డాన్స్ లతో తల్లిదండ్రులతో పాటు పలువురిని ఆకట్టుకున్నారు. నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు చాలా చక్కగా భగవంతుని వేషధారణలో నృత్యాలు వేసి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం సీఐ వేంకటేశం మాట్లాడుతూ పిల్లల చదువుతో పాటు ఆటపాటలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రోత్సహిస్తూ క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన తాము అంచెలంచెలుగా ఎదిగామని, దీనికి నిలువెత్తు నిదర్శనం తన తల్లి వనజ కుమారి అన్నారు. తాను వేరొక పాఠశాలలో చదువు చెబుతూ అక్కడ వచ్చిన డబ్బులతో ఈ కృషి హై స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు శాలరీలు ఇచ్చి నిర్వహించామన్నారు. అంతే కాక తాను కూడా స్కాలర్ షిప్ పైనే చుదువుకున్నానని, ఇప్పుడు కృషి హై స్కూల్‌లో చదివే విద్యార్థులకు పదవ తరగతి ఉత్తీర్ణులై 1, 2వ ర్యాంకులు సాధించిన విధార్థులకు స్కాలర్ షిప్‌లు అందిస్తున్నామని తెలిపారు. ఆ రోజు 200 మంది పిల్లలతో మొదలై ఈ రోజు 1300 మంది పిల్లలు చదువుతున్నారని, తమకెంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. తన తల్లికి ఇచ్చిన మాట ప్రకారం 2000 మంది పిల్లలతో కృషి పాఠశాలను చూడాలనే కోరిక నెరవేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, శివయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేష్, ఆంజనేయులు, వినోద్ ఇతర పాఠశాలల కరస్పాండెంట్‌లు, స్థానిక నాయకులు రవీందర్, రవి, శ్రీనివాస్, విద్యార్థుల తల్లి తండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల కోసం కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూం ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ .



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మెదక్ జిల్లాలో ఉన్న నర్సాపూర్ నియోజకవర్గం లో బి వి ఆర్ ఐ టి ఇంజినీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూంలను శుక్రవారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం బి వి ఆర్ ఐ టి ఇంజనీరింగ్ కళాశాల లో కౌంటింగ్ సెంటర్, స్ట్రాంగ్ రూం లను పరిశీలించడం జరిగిందన్నారు.పార్లమెంట్ ఎన్నికల కోసం నర్సాపూర్ నియోజకవర్గం లో ఉన్న బి వి ఆర్ ఐ టి కళాశాలలో 5 సెగ్మెంట్ లకు కౌంటింగ్ సెంటర్, ఒక పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సెంటర్ ను ,ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల లో 2 సెగ్మెంట్ లకు కౌంటింగ్ సెంటర్ లను ఏర్పాటు దిశగా ఏర్పాట్లు చేస్తున్నామని , కౌంటింగ్ సెంటర్,స్ట్రాంగ్ రూంలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి తహశీల్దార్ కమలద్రి, బి వి ఆర్ ఐ టి కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే,ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ బిక్షపతి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్స్ అందజేసిన..!!
### మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** కొల్చారం మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులను అందజేసిన కొల్చారం మండలం బి ఆర్ ఎస్ యువజన అధ్యక్షుడు సంతోష్ రావు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ , బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంపల్లి గౌరీ శంకర్ పాల్గొని , విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు బాగా రాసి అటు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు, మరియు గ్రామానికి మరియు మండలానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో రంగంపేట సొసైటీ వైస్ చైర్మన్ మల్లేశం, టిఆర్ఎస్వి వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, సాయిబాబా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం
### – వాకలపూడి రంగరాయ ప్రసాద్



**కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలోని కమ్మ కులస్తుల స్థితిగతులను ప్రభుత్వం పూర్తిగా అధ్యయనం చేసి, వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని కమ్మ సేవాసంఘం నాయకులు వాకలపూడి రంగరాయప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కమ్మ కులస్తులలో ఎంతో మంది నిరుపేదలున్నారని, వారికి విద్య, వైద్యం, స్వయం ఉపాధి కోసం ఎన్నో తరాలుగా ఎదురు చూస్తున్నారని ఈ క్రమంలో కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్‌లో కమ్మ కులస్తులను ఈబీసీ కేటగిరిలో చేర్చి ప్రభుత్వం వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలని రంగరాయ ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## గర్భాశయ కాన్సర్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) సర్వైకల్ క్యాన్సర్ మహిళలకి ఎక్కువగా వచ్చే ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని కావున ప్రతి ఒక్క మహిళ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి అన్నారు. నిజాంపేట్ పరిధిలోని జెడ్.పి పాఠశాలలో విద్యార్థులకు గర్భాశయ కాన్సర్‌పై శుక్రవారం అవగాహనా సదస్సును మీనాక్షి గ్లోబల్ హాస్పిటల్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ డాక్టర్ ఎల్ వీ శివ రెడ్డి, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ దీప్తి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అఖిలేష్, గైనకాజలిస్ట్ డాక్టర్ శివంకలు ముఖ్యఅథిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది మహిళలకి ఎక్కువగా వస్తుందని, ఈ క్యాన్సర్ ఎంతో మంది ప్రాణాలతో చెలగాటం ఆడుతోందన్నారు. దీనిపట్ల ఖచ్చితంగా ముందు నుండే ఇది ఎందుకు వస్తుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. అంతే కాకుండా యుక్త వయస్సులో కలవడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని, అలాంటి ఆలోచనలను దూరం పెట్టి ఈ వయసులో చదువుపై దృష్టి సారించాలన్నారు.అనంతరం డాక్టర్ శివంక మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్ అనేది గర్భాశయంలోని కణాలకి వచ్చే ఒక రకమైన క్యాన్సర్ అని, లైంగికంగా సంక్రమించే ఇన్ఫెక్షన్ హ్యూమన్ పాపిల్లోమావైరస్ కి సంబంధించిన వివిధ జాతులు సర్వైకల్ క్యాన్సర్‌కు కారణమవుతాయని వివరించారు. హ్యూమన్ పాపిల్లోమావైరస్ కి గురైనప్పుడు శరీరం ఇమ్యూనిటీ కారణంగా సాధారణంగా వైరస్ హాని చేయకుండా అడ్డుకుంటుందని, కొందరిలో వైరస్ సంవత్సరాలు జీవించి ఉంటుందన్నారు. కొన్ని సర్వైకల్ కణాలు.. క్యాన్సర్ కణాలుగా మారతాయని, స్క్రీనింగ్ టెస్ట్, హెచ్.పి.వి ఇన్ఫెక్షన్ నుండి రక్షించే వ్యాక్సిన్‌ని తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చన్నారు. ప్రతి మహిళ ఈ కాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ అవగాహన సదస్సులో హాస్పిటల్ సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు, పాఠశాల విద్యార్థులు సుమారు 1000 మంది పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మల్కాజిగిరి పార్లమెంటు ఏడు నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారని, ప్రతి నియోజకవర్గంలోని ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, రాగిడి లక్ష్మారెడ్డి ని మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయం ఖాయమని హబ్సిగూడ డివిజన్లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి విజయం సాధిస్తామని భారీ మెజార్టీతో మల్కాజిగిరి నియోజకవర్గం పై బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని అన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాకు అవకాశం కల్పించిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్ , హరీష్ రావు కి, నాకు సహకరించిన మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, డివిజన్ కార్పొరేటర్లకు, డివిజన్ పార్టీ అధ్యక్షులకు, నాయకులకు, కార్యకర్తలకు, ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నాపై నమ్మకంతో దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గమైన మల్కాజిగిరి నియోజకవర్గం నుండి నన్ను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినందుకు మల్కాజిగిరి నియోజకవర్గం పై బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, ఆర్ ఎల్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ





**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** చైత్రమాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళ లేదా శుక్రవారం రోజున ( ఏ రోజుముందుగా వస్తే ఆ రోజు) శ్రీ భ్రమరాంబాదేవి అమ్మవారికి కుంభోత్సవం జరపడం సంప్రదాయం. ఈ సంవత్సరం ఏప్రిల్ 26 న ఈ కుంభోత్సవం నిర్వహించబడుతుంది. అమ్మవారికి సాత్త్వికబలి నిర్వహించేందుకు( కొబ్బరికాయలు, గుమ్మడికాయలు, నిమ్మకాయలు, మొదలగునవి సమర్పించడం) ఈ కుంభోత్సవం జరిపించడం ఆనవాయితి. కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభహారతి సమర్పించడం ప్రధాన ఘట్టం.కాగా ఈ ఉత్సవాన్ని పురస్కరించుకుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రోజులలో అమ్మవారికి కొబ్బరికాయలను సమర్పించడం జరుగుతోంది.ఇందులో భాగంగా శుక్రఅనగా అమ్మవారికి కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు,కుంకుమలతో వాటికి పూజాదికాలు జరిపించడం జరిగింది. తరువాత అమ్మవారికి ఈ కొబ్బరికాయలు సమర్పించబడ్డాయి.

# 27నుంచి టెట్‌కు దరఖాస్తులు

**హైదరాబాద్ :** తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష2024 నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ మార్చి 14న విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన పేపర్ ప్రకటన మార్చి 15న ప్రచురితమైంది. అయితే టెట్ అర్హతలు, వయోపరిమితి, ఇన్‌ఫర్మేషన్ బులిటిన్‌ను (పూర్థిస్థాయి నోటిఫికేషన్) మార్చి 20 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని విద్యాశాఖ సూచించింది.

టెట్ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 27 నుంచి ప్రారంభంకానుంది. ఆసక్తిగల అభ్యర్థులు ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం.. మే 20 నుంచి జూన్ 3 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

టీఎస్ టెట్- 2024 షెడ్యూలు (టూ ౧ఋ 2024 ౧ాఞప్రవటబీశ్రీవ)..
- టెట్- 2024 నోటిఫికేషన్ వెల్లడి: 14.03.2024.
- టెట్- 2024 పూర్తిస్థాయి నోటిఫికేషన్ అందుబాటులో: 20.03.2024.
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 27.03.2024.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 10.04.2024.
- టెట్-2024 పరీక్ష నిర్వహణ: 20.05.2024 - 03.06.2024.

డీఎస్సీ కంటే ముందే టెట్..
రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఫిబ్రవరి 29న డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి విదితమే. మార్చి 4 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. డీఎస్సీ రాయాలంటే ముందుగా టెట్‌లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. తాజాగా టెట్ నిర్వహించకపోవడం వల్ల డీఎస్సీ-2024కు దరఖాస్తు చేసుకునే అర్హతను కోల్పోతామని డీఈడీ, బీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగులు ఆందోళన వ్యక్తంచేశారు. దీనిపై స్పందించిన డీఎస్సీ పరీక్షల కంటే ముందుగానే టెట్ నిర్వహించాలని నిర్ణయించింది.

ఈ మేరకు మార్చి 14న పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన మార్చి 14న టెట్-2024 నోటిఫికేషన్ జారీ చేశారు. తొలిసారిగా టెట్ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ)లో నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. ఈ నిర్ణయంతో డీఎస్సీ రాసే వారి సంఖ్య భారీగా పెరగనుంది. టెట్‌లో వచ్చిన మార్కులకు టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్టు(ంఖీ)లో 20 శాతం వెయిటేజీ ఇస్తున్నందున దీనికి భారీగా డిమాండ్ ఉంది.

**గతేడాది ఉత్తీర్ణత తక్కువే..** గతేడాది సెప్టెంబరులో నిర్వహించిన తెలంగాణ పేపర్-1లో 82,489 మంది(36.89%) ఉత్తీర్ణత సాధించగా.. పేపర్-2లో 29,073 మంది(15.30%) మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇదే సమయంలో గురుకుల ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ ఇతర పోటీ పరీక్షలు ఉండటంతో పూర్తిస్థాయిలో సన్నద్ధత కాలేకపోయామని, అందువల్లే ఉత్తీర్ణత శాతం తగ్గిందనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.డీఎస్సీ దరఖాస్తు గడువు పొడిగింపు.. జులై 17 నుంచి పరీక్షలు ప్రభుత్వం డీఎస్సీ పరీక్షల తేదీలను ప్రకటించడంతోపాటు.. దరఖాస్తు గడువునూ పెంచింది. ఈ మేరకు జులై 17 నుంచి 31 వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు విద్యాశాఖ కమిషనర్ వెల్లడించారు. అలాగే ఏప్రిల్ 4 వరకు ఉన్న దరఖాస్తును గడువును జూన్ 20 వరకు పొడిగించామని ప్రకటించారు. తాజాగా టెట్ నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో పొడిగించినట్లు వెల్లడించారు. డీఎస్సీ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తుండటంతో.. కనీసం 10 రోజులపాటు పరీక్షలు జరుగనున్నాయి. ఒకే అభ్యర్థి సెకండరీ గ్రేడ్ టీచర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు స్కూల్ అసిస్టెంట్‌లో గణితం, ఫిజిక్స్ వంటి వివిధ సబ్జెక్టులకు పోటీపడనున్న నేపథ్యంలో పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, దగఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు.

## మల్కాజ్ గిరిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

**మేడ్చల్** హైదరాబాద్ హబ్సిగూడ లో మల్కాజిగిరి బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా ఎన్నికైన రాగిడి లక్ష్మారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం అయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా కృషి చేసిన రాగిడి లక్ష్మారెడ్డి కి ఎంపి గా అవకాశం ఇవ్వడం శుభ పరిణామమని , భారీ మెజారిటీతో రాగిడి లక్ష్మారెడ్డి ఎంపిగా విజయం సాధిస్తారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి అన్నారు . దేశంలో అతిపెద్ద పార్లమెంట్ నియోజకవర్గం అయిన మల్కాజిగిరి నుండి బిఆర్ఎస్ పార్టీ ఎంపి గా అవకాశం ఇవ్వడం పట్ల కేసీఆర్ , కేటీఆర్ , హరీష్ రావు లకు రాగిడి లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలలో ఎమ్మెల్యే లు అందరినీ సమన్వయం చేసుకుంటూ ప్రజల్లో ఉంటూ మల్కాజిగిరి పార్లమెంట్ లో విజయకేతనం ఎగుర చేస్తానని రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్పోరేటర్లు ప్రభుదాస్ , దేవేందర్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు బన్నాల ప్రవీణ్ , అరటికాయల భాస్కర్ , ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## శనివారం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనున్న కేంద్ర ఎన్నికల సంఘం

**హైదరాబాద్ :** శనివారం కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది.

లోక్ సభతో పాటు ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ వివరాలు వెల్లడించనుంది. రేపు మధ్యాహ్నం మూడు గంటల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనుంది.ఆంధ్రప్రదేశ్, జమ్ము కశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిశా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్, బిజెపిలు ఇప్పటికే ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నాయి.

## బీజేపీ క్విడ్ ప్రోకోకు పాల్పడింది...

**న్యూఢిల్లీ :** ఎలక్టోరల్ బాండ్స్ కేసు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే ౣఎపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. అడిగిన విధంగా సరైన వివరాలు ఇవ్వడం లేదని మండి పడుతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు గుప్పిస్తోంది. ఎలక్టోరల్ బాండ్స్ పేరు చెప్పి బీజేపీ అవకతవకలకు పాల్పడిందని,అది ఎక్కడ బయటపడుతుందోనని భయపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. డొల్ల కంపెనీలను రక్షించేందుకు ఇలా పెద్ద ఎత్తున విరాళాలు తీసుకుందని ఆరోపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ ఈ వివాదంపై తీవ్రంగా స్పందించారు. యునిక్ బాండ్ ఐడీ నంబర్స్ అందరికీ తెలిసేలా వెల్లడించాలని, అప్పుడే నిజానిజాలేంటో బయటపడతాయని డిమాండ్ చేశారు. కావాలనే ౣఎ ఈ విషయంలో జాప్యం చేస్తోందని, ఎన్నికల వరకూ ఇలాగే సాగదీయాలని చూస్తోందని విమర్శించారు. 2019 నుంచి బీజేపీకి రూ.6 వేల కోట్ల మేర విరాళాల రూపంలో వచ్చాయని వెల్లడించారు. దాదాపు 1,300 సంస్థలు, వ్యక్తులకు ౣఎ ఎలక్టోరల్ బాండ్స్ విక్రయించిందని తేల్చి చెప్పారు. ఇప్పటికే విడుదలైన వివరాల ఆధారంగా చూస్తే బీజేపీ కచ్చితంగా ఏదో మోసానికి పాల్పడినట్టు అర్థమవుతోందని ఫైర్ అయ్యారు జైరాం రమేశ్. "బీజేపీ ఎలక్టోరల్ బాండ్స్ పేరు చెప్పి క్విడ్ ప్రో కో కి పాల్పడింది. కొన్ని కంపెనీలు బీజేపీకి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చాయి. అలా ఇచ్చిన వెంటనే ఆ సంస్థలకు భారీ లాభాలు వచ్చాయి. ఇదే అనుమానంగా ఉంది. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రా ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రూ.800 కోట్లు ఇచ్చింది. 2023 ఏప్రిల్‌లో రూ.140 కోట్లు విరాళమిచ్చింది. ఆ తరవాత నెల రోజులకే థానే బోరివల్ ట్విన్ టన్నెల్ ప్రాజెక్ట్ కాంట్రాక్ట్‌ని ఆ కంపెనీకి కట్టబెట్టారు. రూ.14,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్ ఇది"
– జైరాం రమేశ్, కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ

ఆ వివరాలు ఎక్కడికి పోయాయి: కాంగ్రెస్ 2022 అక్టోబర్ 7వ తేదీన జిందాల్ స్టీల్ కంపెనీ ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో రూ.25 కోట్ల విరాళమిచ్చిందని, ఆ తరవాత మూడు రోజులకే ఓ కోల్‌మైన్‌ని కట్టబెట్టారని ఆరోపించారు. అంతే కాదు. గతేడాది కేంద్ర ప్రభుత్వం కావాలనే ఈడీ, సీబీఐ దాడులు చేయించి, బెదిరించి విరాళాలు రాబట్టుకుందని విమర్శించారు. విరాళాలు ఇచ్చిన కంపెనీలకు భారీ లాభాలు వచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారని ఆరోపణలు చేశారు. పైగా ఓ కంపెనీ ఇంత మాత్రమే విరాళంగా ఇవ్వాలన్న నిబంధననూ కావాలనే తొలగించారని మండి పడ్డారు. అసలు కీలకమైన డేటా కనిపించకుండాపోవడమే అన్నింటికన్నా ఎక్కువ అనుమానాలకు తావిస్తోందని కాంగ్రెస్ అంటోంది. దాదాపు రూ.2,500 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్స్ వివరాలు కనిపించకుండా పోయాయని చెబుతోంది. 2018 మార్చి నుంచి 2019 ఏప్రిల్ మధ్య కాలంలోని బాండ్ల వివరాలు మిస్ అవ్వడంపై అనుమానాలు వ్యక్తం చేస్తోంది. ప్రస్తుతం ఈ కేసుపై సుప్రీంకోర్టు కాస్త గట్టిగానే దృష్టి పెట్టింది.

## అన్నా అనుకున్నావాడి నుంచే ఇబ్బందులు

**కడప :** వైఎస్ వివేకా హత్య కేసులో హంతకులు ఎవరో కాదని.. బంధువులే అని సాక్ష్యాలు వేలెత్తి చూపుతున్నాయని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. మాజీ మంత్రి వివేకా ఐదో వర్థంతి సందర్భంగా కడపలో శుక్రవారం నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. 'అన్నా అని పిలిపించుకున్న వారే హంతకులకు రక్షణ కల్పిస్తున్నారు. చిన్నాన్న వైఎస్ వివేకా మరణంతో ఎక్కువగా నష్టపోయింది చిన్నమ్మ సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె సునీత. బాధితులకు భరోసా ఇవ్వాలన్న ఆలోచన లేకపోగా ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటివరకూ హత్య చేసిన, చేయించిన వారికి శిక్ష పడలేదు. చిన్నాన్న చివరి క్షణం వరకూ వైసీపీ కోసమే పని చేశారు. అలాంటి వ్యక్తిపై నిందలు వేస్తారా.?. సాక్షిలో పైన వైఎస్ ఫోటో.. కింద ఆయన తమ్ముడి వ్యక్తిత్వంపై నిందలు వేశారు. జగనన్నా.. అద్దం ముందు నిల్చొని ప్రశ్నించుకోండి. మీ మనస్సాక్షి ఏం చెబుతుందో వినండి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన తోబుట్టువుల కోసం ఏం చేశారో మీకు తెలియదా.? ఆయన వారసుడిగా మీరేం చేశారు. ఇది ఆస్తి, అంతస్తు కోసం జరుగుతున్న పోరాటం కాదు. న్యాయం కోసం పోరాటం. ప్రజలంతా ఓ నిర్ణయం తీసుకోవాలి.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు.'వైఎస్ వివేకా ఒక మంచి మనిషి. వివేకాది అద్భుతమైన వ్యక్తిత్వం. సునీత నేను కలిసే పెరిగాం. చిన్నాన్న నన్ను ఆఖరిగా కలిసినప్పుడు ఎంపీగా పోటీ చేయాలని అడిగారు. నేను వద్దన్నా వినకుండా.. నన్ను ఒప్పించి మరీ వెళ్లారు. ఆయన చనిపోయి 5 ఏళ్లు గడించింది. ఆయన మరణం ఇప్పటికీ నమ్మలేని నిజం. రాజకీయ విష సర్పాల కోరల్లో చిక్కుకుని... దుర్మార్గపు పాలన చక్రాల కింద నలిగి.. న్యాయం కోసం, ధర్మం కోసం పోరాటం చేస్తున్న ఓ నిప్పులాంటి నిజం. వివేకా హత్య కేసులో నిందితులకు ఇప్పటికీ శిక్ష పడలేదు. అంతటి వ్యక్తికే న్యాయం జరగలేదంటే, సమాజంలో మిగతా వారి పరిస్థితి ఏంటి.?. అన్నా అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణ గా ఉన్నాడు. అందుకే న్యాయం జరగలేదు. తోడబుట్టిన చెల్లెళ్లు అని చూడకుండా అవమానాలకు గురి చేసినా తట్టుకున్నాం. సునీత కుటుంబం హత్య చేసి ఉంటే మీరు ఆమెను ఎందుకు అరెస్ట్ చేయలేదు.?. డాక్టర్ గా సునీతకు ఓ స్థానం ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తనకంటూ ఓ పేరు ఉంది. సునీతకు, చిన్నమ్మ కి మాట ఇస్తున్నా. ఎవరు ఉన్నా లేకున్నా... వైఎస్సార్ బిడ్డ మీకు అండగా ఉంది. సునీత పోరాటానికి నేను బలం అవుతా. ఇది ఆస్తి, అంతస్తు కోసం కాదు. న్యాయం జరగాలని కొట్లాడుతున్న ఓ బిడ్డ కోసం పోరాటం. ప్రజలంతా న్యాయం పక్షాన నిలబడాలని ఓ నిర్ణయం తీసుకోవాలి. హత్యా రాజకీయాలను ఛీ కొట్టి ఓ గుణపాఠం చెప్పాలి.' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## వైఎస్ఆర్‌సిపిలో చేరిన కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వైసిపి, టిడిపి రాజకీయ నాయకులు దూకుడు పెంచారు. వైఎస్ఆర్‌సిపి నుంచి మంత్రులు, పలువురు ఎంఎల్‌ఎలు టిడిపిలో చేరారు. టిడిపిలో కొందరికి ఎంఎల్‌ఎ టికెట్ దక్కకపోవడంతో వైసిపి వైపు మొగ్గు చూపుతున్నారు. కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వైఎస్ఆర్‌సిపిలో చేరారు. కొన్ని రోజుల నుంచి ఆయన వైసిపిలో చేరుతారని ప్రచారం జరిగిన విషయం ఇవాళ్టితో స్పష్టమైంది. శుక్రవారం తాడేపల్లి క్యాంపస్ ఆఫీస్‌లో సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడారు. వైసిపిలో చేరడంతో తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తానని వివరణ ఇచ్చారు. జగన్ పాలనతో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని ప్రశంసించారు. కాపు సంక్షేమ సంఘ అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య కుమారుడు సూర్య ప్రకాష్ వైఎస్ఆర్‌సిపిలో చేరిన విషయం తెలిసిందే.ముద్రగడ 1978లో జనతా పార్టీలో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఉమ్మడి ఏపిలో నాలుగు సార్లు ఎంఎల్‌ఎ, ఒకసారి ఎంపిగా విజయం సాధించారు. 1999 పార్లమెంటు ఎన్నికలలో టిడిపి తరుపున ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలలో ఆయన మంత్రిగా సేవలందించారు. గత పది సంవత్సరాల నుంచి ముద్రగడ చుట్టూనే రాజకీయ పరిణామాలు తిరుగుతున్నాయి. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కాపు కమ్యూనిటికి చెందిన వ్యక్తి కావడంతో ఆ పార్టీలో ముద్రగడ చేరుతారని ప్రచారం జరిగింది. పవన్ తీరు నచ్చక ఆయన జనసేనలోకి వెళ్లలేదు.

# వివేకా కేసును నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

**అనకాపల్లి** మాజీమంత్రి వివేకానంద రెడ్డి వర్ధంతి నాడు మాజీ మంత్రి జనసేన పార్టీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ నిరసన తెలియజేశారు. వైయస్ వివేకానంద రెడ్డి కుటుంబ సభ్యులు ఐదు సంవత్సరాలైనా ఈ ప్రభుత్వం హత్య కేసు నిర్వీయం చేస్తున్నారని వెంటనే సిబిఐ దర్యాప్తు చేయాలని కోరారని కొణతాల రామకృష్ణ తెలిపారు. ఇలాంటి హత్య రాజకీయాలకు ఈ వైయస్సార్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని ఈ ప్రభుత్వాన్ని వెంటనే గెద్దె దించే వరకు జనసేన తెలుగుదేశం బిజెపి ఒక సైనికుల్లా పనిచేయాలని పీల గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. వివేకానంద రెడ్డి వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ లో ఉన్న గాంధీ విగ్రహం దగ్గర నిరసన తెలియజేశారు. భవిష్యత్తులో ఇలాంటి రాజకీయ నాయకులకు బుద్ధి చెప్పే విధంగా ఉండాలని ప్రతి వ్యక్తి కార్యకర్త నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన తెలుగుదేశం బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచితంగా ఫోన్ ద్వారా వైద్య సేవలు అందిస్తా

**– డాక్టర్ బండారి తిరుపతి న్యూరో సర్జన్**

**కమాన్ పూర్** ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని డాక్టర్ బండారి తిరుపతి న్యూరో సర్జన్ తెలిపారు. చాలామంది ఈ మధ్యకాలంలో నరాల సమస్యలతో బాధపడుతున్నారని చాలామందికి ఆర్థిక స్థోమత లేక వాళ్ళు చికిత్స చేసుకోకుండా బాధపడుతున్నారని అటువంటి వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడమే తమ ధ్యేయమని డాక్టర్ తిరుపతి తెలిపారు గడిచిన మూడు సంవత్సరాలుగా 18000 పైగా రోగులకు ఉచితంగా ఆన్ లైన్ మరియు లైన్ లో వైద్య సేవలు చేయడం జరిగిందని డాక్టర్ తిరుపతి పేర్కొన్నారు. అదే ఉద్దేశంతో ఉచిత ఆన్లైన్ సేవలు మొదలు పెట్టడం జరిగిందని ఏదైనా వైద్య సమస్యలు ఉన్నచో సంప్రదించాలని కోరారు. ఇందులో తలనొప్పి. పరిషపు నొప్పి ,మెడ నొప్పి ,భ్రమ తల తిప్పడం ,వెన్నునొప్పి, కంటి నరముల జబ్బులు, నరాల బలహీనత, కంటి చూపు తగ్గడం ,తిమ్మిర్లు షుగర్ వచ్చు నరాల వ్యాధులు ,ఫిట్స్ ,మూర్చ ,కాళ్లల్లో మంటలు, తల తిరగడం నీరసం ,పిల్లల్లో వచ్చు ఫిట్స్ ,జ్ఞాపక శక్తి తగ్గడం ,పిల్లలకు మాటలు రాకపోవడం, పిల్లల్లో సరైన ఎదుగుదల లేకపోవడం, బ్రెయిన్ ట్యూమర్, పక్షవాతం, కండరాల ,జబ్బులు ,మూతి వంకర ,మాటలు కోల్పోవడం, మెదడు జ్వరం ,వెన్నుపూస సమస్యలు డిస్క్ సమస్యలు నిద్రలేమి ,మానసిక ఆందోళన ,మెదడులో రక్తం గడ్డకట్టుట ,స్పర్శను కోల్పోవడం, తలలో నీరు పెరగడం, నడక సరిగ్గా రాకపోవడం, పాదాలు బరువుగా ఉండటం, తిమ్మిర్లు రావడం , వంటి వాటికి ఫోన్ ద్వారా సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని అలాగే చికిత్స చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సోమవారం నుండి శనివారం వరకు రాత్రి 7:30 గంటల నుండి 8:30 గంటల వరకు 9032373136 నెంబర్కు సంప్రదించాలని కోరారు. అలాగే పాలకుర్తి మండలం కన్నాల మాజీ సర్పంచ్ మల్క చంద్రకళ రామస్వామి ల వారి సౌజన్యంతో వైద్య సేవలు అందించబడునని తెలిపారు.

# బ్యాంకుల ద్వారా ఎటువంటి అనుమానాస్పదమైన లావాదేవీలు జరగకుండా చర్యలు చేపట్టండి

**కర్నూలు :** బ్యాంకుల ద్వారా ఎటువంటి అనుమానాస్పదమైన లావాదేవీలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకుల ద్వారా నగదు లావాదేవీలు, పోస్టల్ కార్డుల డిస్పాచ్ పై బ్యాంకర్స్, పోస్టల్ సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎప్పుడైనా నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఎన్నికల వ్యయ నిర్వహణ కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అమలులోకి వస్తుందన్నారు. ఎప్పుడైతే ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వస్తుందో అప్పటి నుంచి మొత్తం ప్రభుత్వ యంత్రాంగం అంతా ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి గాను ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురి చేయకుండా వారి ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్వహించాడం ఎన్నికల కమిషన్ ఉద్దేశ్యం కాబట్టి బ్యాంకులు కూడా ఆ కారణంగా ప్రముఖంగా ఉంటాయన్నారు. అందుకుగాను బ్యాంకులు నగదు లావాదేవీలకు సంబంధించి కూడా కొన్ని నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఏదైనా బ్యాంకు ఖాతా నుంచి గత రెండు నెలలుగా లక్ష అంతకు మించిన నగదు లావాదేవీలు (డిపాజిట్/విత్ డ్రా) లేని ఖాతాలో ఉన్నట్టుండి నగదు డిపాజిట్/విత్ డ్రా చేసినట్లయితే సదరు బ్యాంకు ఖాతాను అనుమానాస్పద ఖాతాగా గుర్తించి బ్యాంకర్లు వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని రావాలన్నారు. అలాంటి ఖాతాలను ఎన్నికల వ్యయ నిర్వహణ సభ్యులు ఎల్డిఎం, నోడల్ అధికారులతో విచారణ చేయించడం జరుగుతుందన్నారు. బ్యాంకు ఖాతా నుంచి ఆన్లైన్ (అర్టిజీస్) విధానం ద్వారా ఒకే సారి ఎక్కువ మంది ఖాతాలకు గతంలో ఎన్నడూ జరగని ఆన్లైన్ లావాదేవీలు జరగకుండా ఉండి ఉన్నట్టుండి జరుగుతున్న ఆన్లైన్ లావాదేవీలకు సంబంధించిన వివరాలను కూడా బ్యాంకులు నివేదిక అందజేయాలన్నారు. అభ్యర్థి బ్యాంకు ఖాతా, అభ్యర్థి భార్య/భర్త, అభ్యర్థి డిపెండెంట్స్ సంబంధించి వారు నామినేషన్ వేసే సమయంలో అఫిడవిట్ లో పొందుపరిచిన బ్యాంకు ఖాతాల నుండి లక్ష అంతకు మించి డిపాజిట్/విత్ డ్రా చేసినట్లయితే అందుకు సంబంధించిన వివరాలను కూడా బ్యాంకర్స్ ఇవ్వాలన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్షా కేంద్రం వరకు ఉచిత ప్రయాణ అవకాశం

జిల్లాలో పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు తమ నివాస స్థలం నుంచి పరీక్షా కేంద్రం వరకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రజా రవాణా శాఖ జిల్లా అధికారి టి శ్రీనివాసులు తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం ఈ అవకాశం కలిపిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల వద్ద ఎలాంటి బస్సు పాస్ లేనప్పటికీ పరీక్ష రాసే విద్యార్థులు తమ ఒరిజినల్ హాల్ టికెట్ ను బస్సు కండక్టర్కు చూపించి తమ నివాస స్థలం నుంచి పరీక్ష కేంద్రం వరకు పల్లె వెలుగు బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని తెలిపారు. పరీక్ష అనంతరం పరీక్షా కేంద్రం నుంచి వారి నివాస స్థలం వరకు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించినట్లు వివరించారు. అయితే ఈ ఉచిత ప్రయాణం కేవలం పరీక్ష జరిగే తేదీల్లో ,పరీక్ష సమయాల్లో మాత్రమే అనుమతించబడుతుందని ఆయన వివరించారు. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఒక తేదీని సెలవు దినంగా ప్రకటించినప్పటికీ ఆ తేదీల్లో పరీక్ష ఉన్నట్లయితే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి టి శ్రీనివాసులు కోరారు.

# టికెట్ ఇవ్వకపోతే ఇండి పెండెంట్ గెలిపించి చూపిస్తాం

**కౌతాళం** మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ రాఘవేంద్ర రెడ్డికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా ఉపాధ్యక్షులు స్థానిక నివాసములో అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.క్లస్టర్ ఇంచార్జ్ లు తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్ ,తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అల్లూరి వెంకటపతి రాజు కొట్రెష్ గౌడ్ మాట్లాడుతూ

గత 15 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీలో ప్రతి కార్యకర్తకు అన్ని విధాలుగా అండగా ఉన్న నాయకుడు తిక్కరెడ్డి అని వైసిపి ప్రభుత్వంలో వైఎస్ఆర్ నాయకులు చేస్తున్న దౌర్జన్యాలను ఎదుర్కొని ప్రతి కార్యకర్తకు భరోసా ఇస్తూ కార్యకర్తలకు కష్టం వచ్చిన నష్టం వచ్చిన అండగా ఉండి ప్రతి కార్యకర్తను కాపాడుకుంటూ వస్తూ కుల మతలకు అతీతంగా అందరికీ దగ్గరయి ప్రతి కుటుంబ సమస్యను తెలుసుకుని నిరంతరం పోరాడుతూ మంత్రాలయం నియోజకవర్గం ప్రజలకు అండగా ఉండి తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశారని పార్టీ ఏ కార్యక్రమానికి ఇచ్చిన పాలకుర్తి తిక్కరెడ్డి విజయవంతం చేశారని అంతేగాని నిన్న మొన్న పార్టీలోకి వచ్చి పార్టీ సభ్యత్వం లేని వైసిపి పార్టీ ఎమ్మెల్యే బాలనాగరెడ్డి కోవర్ట్ కు పార్టీ టికెట్ ఇచ్చారని మేము పనిచేయమని పార్టీ పునరాలోచించి తిక్కారెడ్డి గారికి టికెట్ ఇస్తేనే మేము కష్టపడి పని చేసి తిక్కరెడ్డి గెలిపిస్తామని లేకపోతే కౌతాళం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు రాజీనామాలకు సిద్ధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్ దని టిప్పు సుల్తాన్ కురుగోడు రాజనంద్ బాపురం వెంకట్ రెడ్డి రమేష్ గౌడ్ , మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి రెహ్మాన్ , ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రాజబాబు తిప్పుల దొడ్డి మల్లయ్య,సోమనాథ్, గోవిందు, ఉమేష్ గౌడ్ మల్లప్ప గౌడ్,వడ్డే ఉషేని, చంద్రప్ప గౌడ్, చాకలి వెంకటేష్, భూషన్ గౌడ్, చుడి సురేష్, వడ్డే ఈరన్న,,,కుంటానహల్ దొడ్డన గౌడ్,జయప్ప,ఎరిగేరి బసవరాజు, వీరేష్ ,ఎరిగేరి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ లక్ష్మీ నరసయ్య సేవా ప్రయాణంలో

# మరో మైలురాయి...

**– ఆయన సేవలకు దక్కిన అరుదైన గౌరవం..**

**– డాక్టరేట్ ప్రధానం చేసిన హెచ్ ఎస్ సి టైం పాస్ సమోసా విశ్వ విద్యాలయం...**



**కమాన్ పూర్** మాజీ పోలీస్ కానిస్టేబుల్, సామాజికవేత్త, దళిత రత్న, బెస్ట్ లీడర్ షిప్ ఇలా ఎన్నో అవార్డులకు, రివార్డులకు సుపరిచితుడైన పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కి చెందిన దేవీ లక్ష్మీ నరసయ్య కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సేవా ప్రయాణం మరో మైలురాయికి చేరుకుంది. ఈ మేరకు హైదరాబాదులో గురువారం హెచ్ ఎస్ సి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసి ఘనంగా సత్కరించింది. ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ అందుకున్న దేవి లక్ష్మీనరసయ్య విశిష్టత గురించి.... 1992లో పోలీసు ఉద్యోగంలో చేరిన ఆయన అప్పటినుంచి తన సేవ ప్రయాణం ప్రారంభించాడు. తనకు వచ్చే నెలసరి జీవితంలో 10 శాతం పేద విద్యార్థులకు ఖర్చు చేశాడు. నిరుపేద విద్యార్థులకు ఫీజులు ఇవ్వడం, నోట్ బుక్స్, దుస్తులు సమకూర్చడం వంటివి చేశాడు. అక్కడితో ఆగకుండానే ఇక సమాజ హిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన ఆయన ఇప్పటివరకు 62 సార్లు రక్తదానం చేసి రక్తదాత ప్రాణదాత అవార్డులను కూడా అందుకున్నారు, పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో తన వంతు పాత్ర పోషించి 1992లో పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ కాలంలోనే వృక్షమిత్ర అవార్డును అందుకున్నారు. తాను చదువుకున్న పాఠశాలలోనే మొక్కలు నాటి అవి చెట్లుగా ఎదగెందుకు సంరక్షణ బాధ్యత తీసుకొని సఫలీకృతుడయ్యాడు. ఇక వేసవికాలంలో ప్రజల దాహార్తి తీర్చడానికి జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా పారిశ్రామిక ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం ను ముందుకు తీసుకు వెళ్లడంలో వరంగల్, హుజురాబాద్, కాగజ్ నగర్, కన్నాల తదితర మారుమూల ప్రాంతాలకు వెళ్లి అంబేద్కర్ ఇజంపై అవగాహన కల్పించారు. ప్రధానంగా కరోనా విపత్తు సంభవించిన సమయంలో కరోనా బాధితుల వద్దకు వెళ్లి పౌష్టికాహారం, మందుల ఖర్చులకోసం ఆర్థిక సహాయం చేయడంతో అప్పుడు కరోనా వారియర్ అవార్డు కూడా లభించింది. ఇక ఆటో డ్రైవర్లకు కూడా తన వంతు సహాయ సహకారాలు అందించారు పేద విద్యార్థుల కోసం సాయి ప్రేమ మందిర్ స్థాపించినప్పుడు తన జీవితంలో నుంచి కొంత మొత్తం వారికే కేటాయించారు. పోలీస్ కానిస్టేబుల్ గా తన వృత్తి ధర్మాన్ని సమర్థవంతమందంగా నెరవేర్చడంలో మంత్రులు, పోలీసు ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రశంసలు అవార్డులు రివార్డులు అందుకున్నారు. ఢిల్లీలో జూనియర్ ఛాంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా బెస్ట్ లీడర్ షిప్ అవార్డును సైతం సొంతం చేసుకున్నారు. వైజాగ్ లో జోన్ ట్రైనర్స్ ఎఫెక్టివ్ లీడర్, నిజాంబాద్ లో స్పీచ్ క్రాఫ్ట్ లో మోస్ట్ అవుట్ స్టాండింగ్ లీడర్, వరంగల్ లో ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ మోస్ట్ అవుట్ స్టాండింగ్ లీడర్ అవార్డులను అందుకున్నారు. ఎంసీఏ జర్నలిజంలో అప్పటి వైస్ ఛాన్సర్ చేతుల మీదుగా మెరిట్ స్టూడెంట్ అవార్డును కూడా సొంతం చేసుకున్నారు. దళిత సామాజిక వర్గం హక్కుల సాధనకై పోరాడుతూనే తెలంగాణ ఉద్యమంలో తన పోలీసు ఉద్యోగాన్ని సైతం తృణప్రాయంగా వదులుకొని ఉద్యమంలో చేరిన ఆయనకు గత ప్రభుత్వం దళిత రత్న అవార్డును కూడా అందజేసింది. ఇక ఆపదలో ఎవరున్నా... తానున్నానంటూ.. ముందు నిలిచి చేయూత అందివ్వడంలో తన తర్వాతే మరెవరైనా అన్నట్టు కోల్బెల్టు ప్రాంతానికి సుపరిచితుడుగా, ఆపద్బాంధవుడిగా ముందు వరుసలో ఉన్న దేవి లక్ష్మీ నరసయ్య సేవలను, ఆయనలోని గొప్పతనాన్ని గుర్తించిన హెచ్ ఎస్ ఎస్ సి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతున్నది.

# బద్వేల్ అసెంబ్లీ బిజెపికి ఇవ్వడంతో షాక్ నుంచి బయటపడలేక పోతున్నా టిడిపి

- బిజెపి అభ్యర్థికి టిడిపి సహకారం అందిస్తుందా ?
- టిడిపిలో చేరిన వైకాపా నాయకులు కార్యకర్తలు తిరిగి సొంతగూటికి వెళతారా ?
- అన్ని అనుమానాలే
- టిడిపి యువనేత రితేష్ కుమార్ రెడ్డి పాదయాత్ర బూడిదలో పన్నీరేనా ?
- తెలుగుదేశం పార్టీలో నిరాశ

**బద్వేలు** బద్వేలు తెలుగుదేశం పార్టీకి ఊహించని విధంగా షాక్ తగిలింది. ఆ పార్టీ నాయకులు కార్యకర్తలకు కోలుకోని విధంగా రాజకీయంగా దెబ్బ తగిలింది. తెలుగుదేశం పార్టీ పుట్టిన తరువాత ఇటువంటి షాక్ ఎప్పుడు కూడా ఏ ఎన్నికల్లోను కూడా తగల్లేదు. 2024 ఎన్నికల్లో మాత్రం ఈ షాక్ తగిలిందని చెప్పాలి. బద్వేలు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రస్తుతం ఏడు మండలాల్లో తెలుగుదేశం పార్టీ ఎంతో బలంగా ఉంది. పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆమె కుమారుడు పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి గత మూడు మాసాలుగా నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో ఉధృతంగా ప్రచారం చేస్తూ పార్టీని బలోపేతం చేశారు. వీరికి తోడు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొజ్జ రోశన్న ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు ఎంతో మద్దతు ఇచ్చి పార్టీని మరింత బలోపేతం చేశారు. ఇది ఎవరు కూడా కాదనలేని సత్యం. అంతేగాక పార్టీ యువ నేత రితేష్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో సుమారు 320 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి పార్టీని మరింతగా బలోపేతం చేశారు. ఇదే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ కుమార్ రెడ్డి నాయకత్వంపై ఎంతో నమ్మకంతో ఏడు మండలాల్లో వైకాపా నాయకులు కార్యకర్తలు వందల సంఖ్యలో ఆ పార్టీని వదిలిపెట్టి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. వీరిలో మండలాధ్యక్షులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ జెడ్పిటి సభ్యులు వైకాపాలో కీలక నేతలు కార్యకర్తలు ఉన్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో బద్వేలు అసెంబ్లీ స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడంతో ఒక్కసారిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆశ్చర్యపోయారు. బిజెపి బద్వేలు అసెంబ్లీ అభ్యర్థి ఇంకా అధికారికంగా ప్రకటించకపోయినా అభ్యర్థికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సహకారం అందిస్తారా అనే అనుమానం ? రాజకీయ పరిశీలకుల్లో ఏర్పడింది. వాస్తవానికి బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో బిజెపి పార్టీ అంతగా లేదు. ఆ పార్టీ నాయకులను కార్యకర్తలను వేళ్ళ మీద లెక్కపెట్టవచ్చు. నాయకులు కార్యకర్తలు బలంగా లేని పార్టీకి బద్వేలు అసెంబ్లీ టికెట్ కేటాయించడంపై రాజకీయ పరిశీలకులు విశ్లేషకులు ఆశ్చర్య పోతున్నారు. బిజెపి అభ్యర్థికి తెలుగుదేశం జనసేన పార్టీలు సహకారం అందించడం డౌటే. ఇలాంటి పరిస్థితుల్లో బద్వేలు అసెంబ్లీలో అభ్యర్థి విజయావకాశాలు ఎలా ఉంటాయని అనేది శేష ప్రశ్న. గత మూడు మాసాలుగా బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ ఊహించని స్థాయిలో ప్రచారం చేసి ప్రజలను ఆకట్టుకుంది బద్వేల్ పట్టణంలో అయితే వీధి వీధిలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను మరి మరి అడిగారు అలాగే ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు

ఇప్పుడు సైకిల్ గుర్తుకు కాకుండా కమలం గుర్తుకు ఓట్లు వేయాలని ఎలా అడగాలో అర్థం కావడం లేదని తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అంటున్నారు. బద్వేల్ అసెంబ్లీ విషయంలో తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరోసారి ఆలోచన చేసి పార్టీ ఇంచార్జి బొజ్జ కు తెలుగుదేశం టికెట్ ఇస్తే బద్వేలు అసెంబ్లీలో పార్టీ జెండా ఎగురవేస్తామని ఎంతో నమ్మకంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు చెబుతున్నారు. ఈ విషయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పునరాలోచన చేయాలని వారంతా ముకుమ్మడిగా కోరుతున్నారు.

# పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ టికెట్ వంశీకృష్ణకే ఇవ్వాలి

**పెద్దపల్లి :** పెద్దపల్లి ఎస్సీ రిజర్వుడు పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణకే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వునుకొండ శ్రీధర్ పటేల్ అధిష్టానాన్ని కోరారు. పెద్దపల్లిలో శుక్రవారం మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు సజ్జాద్ తో కలిసి మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాకా వెంకటస్వామి కుటుంబంతో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. విశాఖ ట్రస్టు ద్వారా ఎన్నో ప్రజాహిత సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని అన్నారు. కాకా కేంద్ర మంత్రిగా, వివేక్ ఎంపీగా ప్రజలకు విశేష సేవలందించారని తెలిపారు. కాకా వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవలందించేందుకు వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిపేందుకు అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని కోరారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తున్న వంశీకృష్ణ గెలుపు సులభమని ధీమా వ్యక్తంచేశారు. వంశీకృష్ణ అభ్యర్థిత్వాన్ని వెంటనే ప్రకటించాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. సమావేశంలో నాయకులు బాలసాని సతీష్ గౌడ్, ఉనుకొండ భూమయ్య, వైకుంఠం, అడ్డగుంట శ్రీనివాస్, ఇమ్రాన్, కోతుల ప్రవీణ్, కోరం నరేందర్ రెడ్డి, బండి రాజు, అనుమాల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**– సి జి ఆర్ ఎఫ్ చైర్మన్ తిరుమల్ రావు**

**.కమాన్ పూర్** విద్యుత్ వినియోగదారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని పి ఎస్ ఎన్పీడీసీఎల్ సిబ్బందికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఫోరం తిరుమల రావు అన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని టీ.ఎస్.ఎన్.పీ.డీ.సీ.ఎల్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఫోరం (సీజీఆర్ఎఫ్) చైర్మన్ కే. తిరుమల్ రావు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని పిల్లిపల్లెలో గల కేవన్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిస్కార వేదిక ఫోరం ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై వినియోగదారులతో సదస్సు నిర్వహించారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినియోగదారులు వినతి పత్రాలు అందాజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించాడానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఉందని తెలియజేయడం కోసం సదస్సులు నిర్వహించి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్ సమస్యలు ఏమైన ఉంటే వాటి పరిష్కారం కోసం ఈమెయిల్ సీపీసీజీఆర్ఎఫ్ఏటిఎస్ఎన్ఎ?పడీసీఎల్.ఇన్ ద్వారా లేదా సెల్ నంబర్లు 9440811299, 8333923840, 9491307004 కు వాట్సాఫ్ ద్వారా వినియోగదారులు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకరావచ్చునని తెలిపారు. ఇందుకోసం ఎలాంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. గృహజ్యోతి పథకంలో అర్హులైన 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులు జీరో బిల్లులు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అలాంటి వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయాలకు వెళ్లి అక్కడ ప్రజాపాలన కేంద్రంలో డాటా ఆఫరేటర్ వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ విసయమై వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో తమ దృష్టికి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించడం జరిగిందని మరికొన్నింటికి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. పేరు మార్పిడి, ఇంటిపై నుండి విద్యుత్ వైర్లు తొలిగించాలని, విద్యుత్ మీటర్లు మంజూరు చేయాలని, విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయాలని, క్యాటగిరి మార్పిడిలాంటి తదతర సమస్యలను పరిష్కరించాలని వినియోగదారులు ఈ సదస్సులో విన్నవించారు. ఈ సమావేశంలో సీజీఆర్ఎఫ్ సభ్యులు ఎన్. నరెందర్, ఆర్. చరణ్ దాస్, ఏడీ విజయ్ పాల్సింగ్, డీఈ ఈశ్వర్ ప్రసాద్, ఎంపీపీ రాచకొండ లక్ష్మి, మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, కమాన్ పూర్ ఇంచార్జీ ఏఈ రవివర్మలతో పాటు సీనియర్ల ఎన్ని ఇన్స్పెక్టర్ గణపతి లైన్ ఇన్స్పెక్టర్లు మతిన్ కృష్ణ లైన్మెన్లు రవి శివకుమార్ జేఎల్ఎం జలపతి కుమార్ చంద్రమౌళి విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్‌ల బృందం

**హైదరాబాద్** హైదరాబాద్ నగర అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పేర్కొన్నారు. ఆరు రాష్ట్రాలకు చెందిన ట్రైనీ ఐ.ఏ.ఎస్ లు బెస్ట్ ప్రాక్టీసెస్ పై అధ్యయనం చేయడానికి జిహెచ్ఎంసి ని సందర్శించారు. ముస్సోరి లో ట్రైనింగ్ పొందుతున్న హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు చెందిన 16 మంది ఐఏఎస్ లు రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం జిహెచ్ఎంసి కి వచ్చారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్ హాల్ లో కమిషనర్ రోనాల్డ్ రోస్ జిహెచ్ఎంసి బెస్ట్ ప్రాక్టీసెస్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి వివరించారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, సి అండ్ డి వేస్ట్ ప్రాసెసింగ్, చెత్త సేకరణ, జి.వి.పి, ఎలిమినేషన్, ఎస్.ఎన్.డి.పి, ఎస్.ఆర్.డి.పి, టౌన్ ప్లానింగ్, ఇంటి నిర్మాణ అనుమతులు, యు.బి.డి ద్వారా చేపట్టిన గ్రీనరి, మోడల్ గ్రేవ్ యార్డ్, మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్స్, మోడల్ మార్కెట్లు, ఫ్లై ఓవర్ బ్రిడ్జి లు, స్ట్రీట్ లైటింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, లేక్స్ అభివృద్ధి, పీఎం స్వానిధి, ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ సిస్టం, వేస్ట్ రీసైక్లింగ్, నగర పౌరులకు అందిస్తున్న సేవలు, హరితహారం, నిధుల సమీకరణ, శానిటేషన్ ల పై వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ... హైదరాబాద్ నగర అభివృద్ధికి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు పచ్చదనాన్ని పెంచడం, టౌన్ ప్లానింగ్, క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా రూపొందించే దిశగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయన్నారు.

ప్రతిరోజు 4500 స్వచ్ఛ ఆటోల ద్వారా నగరంలో ఇంటింటి నుండి చెత్త సేకరణ చేయడం జరుగుతుందని, ప్రతి రోజు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి జవహర్ నగర్ డంప్ యార్డు తరలించడం జరుగుతుందని, దాంతో వర్మి కంపోస్టు తయారీ అవుతుందన్నారు. భవన నిర్మాణ వ్యర్థాల (సి అండ్ డి) ప్లాంట్లను ఏర్పాటు చేశామని, ప్రతిరోజు 1500 మెట్రిక్ టన్నుల సి అండ్ డి సేకరణ చేస్తున్నట్లు వివరించారు. నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఫ్లైఓవర్ లు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు, సోషల్ సెక్యూరిటీ పథకాలు అమలు చేసినట్లు వివరించారు.జిహెచ్ఎంసిలో 6 జోన్లు, 30 సర్కిల్స్ ఉన్నాయని, ముఖ్యంగా జిహెచ్ఎంసి కి ఆదాయ వనరులు బిల్డింగ్ పర్మిషన్ లు, ఇంటి పన్ను, ప్రకటన లు, ట్రేడ్ లైసెన్స్ ల ద్వారా సమకూరుతుందని తెలిపారు. జిహెచ్ఎంసి లో శానిటేషన్ పనుల నిర్వహణ కోసం సుమారు 22 వేల మంది వివిధ కేటగిరి ఉద్యోగులు ఉన్నారని, వారికి ఉచిత హెల్త్ చెకప్ తో పాటు, ఈ ఎస్ ఐ, ఈ పి ఐ, భీమా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్షాలు, వరదలతో ప్రజలు ఇబ్బంది పడకుండా చేపట్టిన నాలా అభివృద్ధి పనుల చర్యలపై వివరించారు. జిహెచ్ఎంసిలో డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేసామని, వరదలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు, ఈదురు గాలులకు చెట్లు విరిగినప్పుడు, భవనాలు కూలిపోయినప్పుడు, ఇతర ప్రమాదాల సమయంలో ఎన్ఫోర్స్ మెంట్, విజిలెన్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సేవలు అందిస్తున్నదని తెలిపారు. ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని, బస్తీ దావఖానాల ద్వారా సేవలందిస్తున్నామని, జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ, ఫుడ్ సేఫ్టీ పై తీసుకుంటున్న చర్యలు, రోడ్ల నిర్వహణ పై వివరించారు. జిహెచ్ఎంసి లో ఐదు రూపాయల కే భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి రోజు 30 వేల భోజనాలు అందిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ లో 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ గా కేటాయిస్తామని, అట్టి నిధులను పార్కుల నిర్వహణ, పచ్చదనానికి వినియోగిస్తున్నట్లు వారికి వివరించారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ అడిగిన పలు అంశాలపై కమిషనర్ వారికి వివరించారు. హైదరాబాద్ నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టిన బెస్ట్ ప్రాక్టీసెస్ బాగున్నాయని ట్రైనీ ఐఏఎస్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ లు దుండిగల్, జవహర్ నగర్ లో గల సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, టీ-హబ్, ఇండస్ట్రీయల్ పార్క్ ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐఏఎస్ లు రమేష్ ఆర్ దామోర్, దుని చంద్ రాణా, రోహిత్ జామ్ వాల్, దిశా ప్రణయ్ నాగ్ వంశీ, అనురాగ్ సక్సేనా, శుచి స్మిత సక్సేనా, అవినాష్ ప్రభాకర్ రావ్ పాతక్, డాక్టర్ ప్రవీణ్ కుమార్ పితాంబర్ దియోరే, ప్రకాష్ బాబురావు ఖాప్లే, గోరక్ష మహాదేవ్ గదిల్ కార్, మకరంద్ ప్రహ్లాద్ దేశ్ముఖ్, మిలింద్ కుమార్ వామన్ రావు సాల్వే, సచిన్ కాలన్ ట్రే, ప్రియాంక గోస్వామి, పుఖ్ రాజ్ సేన్, ప్రకాష్ చంద్ర లు పాల్గొనగా, జిహెచ్ఎంసి అధికారులు ఈ.వి.డి.ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, ఈ.ఎన్.సి జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, డాక్టర్ సునంద, వెటర్నరీ డిడి డాక్టర్ విల్సన్, ఎస్.డబ్లు.ఎం ఈఈ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సొంత గ్రామంలో

# మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ** తాను పుట్టి పెరిగిన బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి రావడం సంతోషంగా ఉందని.. ఊర్లోకి రాగానే చిన్నప్పుడు జ్ఞాపకాలు గుర్తు వస్తున్నాయన్నారు. ఆర్ అండ్ బీ సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి. దాదాపు 67 కోట్ల రూపాయలతో.. బ్రహ్మణవెల్లెంల నుంచి నల్లగొండ, చిట్యాల, నార్కట్ పల్లి లకు డబుల్ రోడ్లు, విస్తరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారెంటీ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామనీ.. ఇది చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయన్నారు.

గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో.. 200 కోట్లు ఇస్తే బ్రహ్మణవెల్లెంల పూర్తి అయ్యేదనీ.. కోమటిరెడ్డి కి పేరు వస్తుందనే.. కావాలని పనులు నిలిపివేశారని ఆయన ఆరోపించారు. వచ్చే వానాకాలం లోపు బ్రహ్మణవెల్లెంల పూర్తి చేస్తానని.. వారంలోపు ఎస్ ఎల్బీసీ ప్రాజెక్ట్ పనులు పునర్ ప్రారంభం అవుతాయనీ చెప్పారు. కోమటిరెడ్డి కుటుంబం.. బలం, బలగం బ్రహ్మణవెల్లెంల గ్రామమని.. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలని చూస్తున్నని అన్నారు. త్వరలో 200 ఇండ్ల నిర్మాణం, పిహెచ్సి ఏర్పాటు సహ ప్రజలకు ఏ కష్టం వచ్చిన.. బ్రహ్మణవెల్లెంల క్యాంప్ ఆఫీస్ నుంచి ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తా అన్నారు. నల్లగొండ, నకిరేకల్ అసెంబ్లీలలో.. మహిళ సంఘాలకు వెయ్యి కోట్ల రుణాలు ఇప్పిస్తా అని మంత్రి కోమటిరెడ్డి హామీనిచ్చారు. గతంలో సెక్రటేరియట్, ప్రగతి భవన్ లోకి ఎమ్మెల్యే లకే అనుమతి లేదనీ.. మేము ఎప్పుడుపోయినా సీఎం రేవంత్ రెడ్డి టైమ్ ఇస్తున్నారన్నారు.

# సెంచరీ కొట్టిన రేవంత్

## ప్రజాపాలన పేరుతో మరో సంచలనం

అదే రోజు ఆరోగ్య శ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్ధిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది.

### అమల్లోకి గృహజ్యోతి

500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు ప్రక్రియ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అప్లికేషన్లు తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూటీని చేసి లబ్ధిదారుల ఎంపిక మొదలు పెట్టారు. రూల్స్ ఫ్రేమ్ చేసి మరో గృహజ్యోతి పథకంతో పాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చారు.

### చేయాల్సినవి చాలానే ఉన్నాయి

ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. దీని కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉంది.

### ఉద్యోగ నోటిఫికేషన్లు

ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా చేపట్టింది రేవంత్ సర్కారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించింది. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో పాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది.

### అసెంబ్లీలో డిష్యూం డిష్యూం

కేంద్రం తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టిన కారణంగా తెలంగాణ ప్రభుత్వం కూడా తాత్కాలిక బడ్జెట్ ప్రవేశ పెట్టింది. కేంద్రం నుంచి రావాల్సి నిధులు ఇతర ఆర్థిక వనరులపై అవగాహన వచ్చిన తర్వాత లోక్‌సభ ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతామని పేర్కొంది. ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే అధికార ప్రతిక్షాల మధ్య హాట్‌హాట్ డిస్కషన్స్ జరిగాయి. భవిష్యత్‌లో అసెంబ్లీ ఎలా ఉండబోతోందో అనే సినిమాకు ముందే ట్రైలర్ ఇచ్చేశాయి.

### శ్వేత పత్రాలు వర్సెస్ పింక్ డాక్యుమెంట్స్

అధికారంలోకి వచ్చిన మొదటిలోనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు రిలీజ్ చేసింది. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. దీనిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య తీవ్ర స్థాయిలో చర్చలు నడిచాయి.

### ప్రాజెక్టులపై ఫైట్

మేడిగడ్డ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య వార్ నడిచింది. అక్కడ పిల్లర్లు కుంగాయని చెప్పుకొచ్చిన ప్రభుత్వం ఎమ్మెల్యేలతో ప్రాజెక్టును సందర్శించింది. జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసింది. అనంతరం కొన్ని రోజుల తర్వాత నిజనిర్ధారణ పేరుతో బీఆర్ఎస్ నేతలు కూడా మీడియాను ప్రాజెక్టు వద్దకు తీసుకెళ్లారు.

### బీఆర్ఎస్ దూకుడు

కృష్ణానదిపై ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగింతపై కూడా తెలంగాణలో దుమారం రేగింది. ఈ విషయంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ నేతలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రధానంగా దీనిపై చర్చ నడిచింది. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఈ పరిస్థితులు తలెత్తాయిన ఆరోపించిన బీఆర్ఎస్ నల్గొండలో భారీ బహిరంగ సభను నిర్వహించి ఇంతలో అప్పగింత నిర్ణయంపై ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. సభా తీర్మానం చేసి కేంద్రానికి పంపించింది.

### పెద్దన్న ప్రధాని

కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా స్నేహపూరకంగానే నడుచుకుంటోంది రేవంత్ సర్కారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు రేవంత్. ప్రధాని వచ్చిన ప్రతిసారి ఎయిర్‌పోర్టుకు వెళ్లి స్వాగతం పలుకుతున్నారు. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రధానిని పెద్దన్నతో పోల్చారు. దీనిపై విమర్శలు వస్తే తన స్టైల్‌లో తిప్పికొట్టారు. ప్రధానమంత్రిని రాష్ట్రానికి కావాల్సిన నిధులు అడుగుతామని వాటిని ఇవ్వకుంటే నిలదీయడానికి వెనక్కి తగ్గబోమన్నారు.

### రేవంత్‌కు ఎన్ని మార్కులు

వందరోజుల పాలన పూర్తి చేసుకొని సెంచరీ కొట్టిన రేవంత్ ప్రస్తుతానికి సిక్స్‌లు భారీగానే ఉన్నాయి. అదే టైంలో డిఫెన్స్‌లో పడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మొత్తానికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన తీరు, ఆసుపత్రిలో ఉన్నప్పుడు కేసీఆర్‌కు పరామర్శించడం, మోడీతో సఖ్యత, గవర్నర్‌కు ఇచ్చిన గౌరవం, అసెంబ్లీలో ప్రతిపక్షాల పట్ల అనుసరించిన తీరు, పార్టీలో అందర్నీ కలుపుకొని వచ్చిన విధానం అన్నింటినీ చూసిన రాజకీయ పరిశీలకులు రేవంత్‌కు 80 శాతం మార్కులు వేయొచ్చని చెబుతున్నారు.

### వలసలు ప్రారంభం

అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. ఆ పార్టీతో కలిసి నడిచేందుకు సిద్ధమవుతున్నారు.

# ఎన్నికల బాండ్ల భారీ స్కాం

పొందిందని.. పెద్ద పెద్ద బిజినెస్‌మెన్‌లు ఆ పార్టీకి భారీగా నిధులు ఎలా సమకూర్చారని ప్రశ్నించారు. ఇక విరాళాలు ఇచ్చిన వారిలో ఎక్కువగా ఈడీ, ఐటీ అధికారుల దాడులను ఎదుర్కొన్నవారే మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేవలం 11 శాతం విరాళాలు మాత్రమే వచ్చినట్లు ఎస్‌బీఐ ఇచ్చిన సమాచారంతో వెల్లడైందని చెప్పారు.ఇక కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడాన్ని ప్రస్తావించిన మల్లిఖార్జున ఖర్గే.. తాము ఎలా ఎన్నికలకు వెళ్లాలని ప్రశ్నించారు.

ఎన్నికల బాండ్ల పేరుతో బీజేపీ కోట్ల రూపాయాలు సేకరించిందని విమర్శించారు. బీజేపీకి రూ.6 వేల కోట్లు విరాళాలు రావడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని మల్లిఖార్జున ఖర్గే అనుమానం వ్యక్తం చేశారు. ఈ విరాళాలపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరిపించాలని.. అప్పటివరకు బీజేపీ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర భారత దేశంలోనే ఇది అతిపెద్ద కుంభకోణమని కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ తెలిపారు. సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం తమకు ఉందని తాము ప్రజా కోర్టుకు వెళ్తామని స్పష్టం చేశారు.

ఈవీఎంలకు కాంగ్రెస్ వ్యతిరేకం కాదని తెలిపిన జైరాం రమేశ్ వీవీప్యాట్‌ల స్లిప్పుల అంశంపై తమ విజ్ఞప్తిని తెలియజేసేందుకు ఏడాదిగా ప్రధాన ఎన్నికల కమిషనర్ అపాయింట్‌మెంట్ కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీలను కలవడానికి ఎన్నికల సంఘం ఎందుకు భయపడుతోందని జైరాం రమేశ్ ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల ముసుగులో చోటుచేసుకున్న అవినీతి కార్యకలాపాలపై కోర్టు నియమించిన అధికారులతో విచారణ జరిపించాలని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ తెలిపారు.

ఎన్నికల బాండ్లు చట్టవిరుద్ధమైందని.. క్విడ్ ప్రో కో కోసమే చేసినట్లు అర్థం అవుతోందని కపిల్ సిబల్ ఆరోపించారు. బాండ్ల ఐడీ నంబర్లను వెల్లడించాలని.. అలా చేస్తే.. ఏ రాజకీయ పార్టీకి ఎవరు ఎంత విరాళం ఇచ్చారనే విషయంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అవినీతి నిరోధక చట్టం కింద దీనిపై దర్యాప్తు జరపాల్సి ఉందని.. కానీ ఈ సమయంలో ఈడీ తీసుకునే చర్యలపై అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల బాండ్ల మోసాలకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక బృందంతో దర్యాప్తు జరిపించాలని కపిల్ సిబల్ డిమాండ్ చేశారు.

# ఆ మూడు హామీలతో జగన్ గెలుపు

ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక మహిళలు వైసీపీ పాలన పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తితో ఉన్నారు. జగన్ ప్రభుత్వం ఇస్తోన్న మెజార్టీ పథకాలు మహిళలకే అందుతున్నాయి. దీంతో మహిళలు అధిక సంఖ్యలో వైసీపీ పార్టీకే మద్దతుగా నిలిచే అవకాశం ఉంది. మద్యపాన నిషేదంతో పాటు, అభ్యున్నతి దిశగా వారికి జగన్ హామీ ఇవ్వాల్సి ఉంది.సంక్షేమం విషయంలో దూసుకుపోతున్న జగన్ సర్కార్ అభివృద్ధి విషయానికి వచ్చే సరికి తీవ్ర విమర్శలను ఎదుర్కొంటుంది. రోడ్లు, మౌలిక వసతుల సదుపాయాల విషయంలో ఏపీ ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయిందనే చెప్పాలి. ఉద్యోగాల కల్పన విషయంలో కూడా సీఎం జగన్ వెనకపడ్డారు. మౌలిక సదుపాయాల కల్పించడంతో పాటు , సాఫ్ట్‌వేర్, ప్రైవేట్ కంపెనీలు వచ్చే విధంగా కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఈ మూడు కీలక అంశాలపై ప్రజలకు సీఎం జగన్ హామీ ఇస్తే వైసీపీకి తిరుగుండదని విశ్లేషకులు భావిస్తున్నారు.

# మల్కాజిగిరిలో మోదీ రోడ్ షో

వరకు దాదాపు 1.2 కిలోమీటర్ల మేర సాగిన భారీ ర్యాలీలో భారీ సంఖ్యలో బీజేపీ శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. అశేష జనవాహినితో రోడ్లన్నీ కాషాయమయంగా మారాయి. ప్రజలకు అభివాదం చేస్తూ ప్రధాని మోడీ ముందుకు కదిలారు. ర్యాలీ ఆద్యాంతం మోడీ నామజపంతో మల్కాజిగిరి మార్మోగింది.కాగా, రోడ్షో అనంతరం రాజ్భవన్‌కు ప్రధాని పయనమయ్యారు. ఇక, శనివారం నాగర్‌కర్నూల్‌లో జరగనున్న బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగిస్తారు. ఈ సభ నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నల్గొండ పార్లమెంట్స్థానాలు లక్ష్యంగా జరగనుంది. అలాగే మార్చి 18న ప్రధాని మోడీ జగిత్యాల బహిరంగ సభలో పాల్గొంటారు. కరీంనగర్, నిజామాబాద్, పెద్దపల్లి ఎంపీ స్థానాలే లక్ష్యంగా ఈ సభకు రూపకల్పన చేశారు. ఈ రెండు సభలకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివస్తారని బీజేపీ నేతలు వెల్లడించారు.

# కాంగ్రెస్, బీజేపీల కుట్రే

అరెస్టులను చేధించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ తమదన్నారు. 14 ఏళ్లు పోరాడి రానే రాదు అన్న రాష్ట్రాన్ని సాధించిన పార్టీ తమ బీఆర్ఎస్ పార్టీ అని చెప్పారు. ఈ కుట్రను రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటామని తెలిపారు. న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన విశ్వాసం ఉందన్నారు. దీనిపై న్యాయవాదులతో సంప్రదించి అక్రమ అరెస్టుపై సుప్రీంకోర్టులో వెంటనే పిటిషన్ వేసి.. న్యాయపరంగా పోరాడతామని హరీశ్ రావు తెలిపారు. కవిత అరెస్టుకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హరీశ్ రావు చెప్పారు. మూడు రోజుల తర్వాత ఈ కేసు విచారణకు వస్తుండగా అంత తొందరగా ఎందుకు కవితను అరెస్టు చేయాల్సి వచ్చిందని హరీశ్ రావు ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల్లో తమను దెబ్బతీయాలనే కుట్రనే ఇది అని రాష్ట్ర ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. ఒక ఎమర్జెన్సీని మించిన పరిస్థితి కనిపించిందని అన్నారు. ఈ ప్రజాస్వామిక చర్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నేడు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయాలని తమ పార్టీ పిలుపునిస్తుందని హరీశ్ రావు తెలిపారు.

# కల్వకుంట్ల కవిత అరెస్ట్

సుమారు 5 గంటల పాటు సోదాలు నిర్వహించిన అధికారులు చివరికి అరెస్ట్ వారెంట్ ఇచ్చి అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం రాత్రి ఆమెను ప్రత్యేక వాహనంలో శంషాబాద్ ఎయిర్?పోర్టుకు తరలించారు. విమానాశ్రయం వద్ద కవిత అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై స్వల్ప లాఠీఛార్జీ చేశారు పోలీసులు. భారీ మొత్తంలో విమానాశ్రయంలో పోలీసులను మోహరించారు. కాగా, శంషాబాద్ విమానాశ్రయం నుంచి రాత్రి 8.45 గంటలకు కవితను ఢిల్లీకి విమానంలో తీసుకెళ్లారు. శంషాబాద్ విమానాశ్రయంలో కుటుంబసభ్యులు, పార్టీ శ్రేణులకు కవిత అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. నేరుగా ఆమెను ఢిల్లీలోని ఈడీ కార్యాలయానికి తీసుకెళ్తారు. నేడు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం రౌస్ ఎవెన్యూ కోర్టులో కవితను హాజరుపర్చనున్నారు.ఈడీ అధికారులు తనను అరెస్ట్ చేయడాన్ని కవిత తీవ్రంగా ఖండించారు. అక్రమ కేసులకు భయపడేది లేదని, ఇలాంటి అణిచివేతలు ఎన్ని జరిగినా ఎదుర్కొంటామని కవిత అన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు మనోధైర్యంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. అధైర్యపడొద్దని కుమారుడికి ధైర్యం చెప్పి ఆమె ఇంటి నుంచి ఈడీ అధికారులతో కారులో బయలుదేరారు. అరెస్ట్ అనంతరం పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. దొంగ కేసులను రాజకీయ కక్ష సాధింపు చర్యలను చట్టం ప్రకారం ఎదుర్కొంటామని కవిత అన్నారు.

### అరెస్ట్ సమయంలో అధికారులతో కేటీఆర్ వాగ్వాదం

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమమని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ఆరోపించారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారని విచారణ అధికారిని కవిత అరెస్ట్ సమయంలో కేటీఆర్ ప్రశ్నించారు. అరెస్టు చేయకూడదంటూ సుప్రీంకోర్టుకు చెప్పిన ఇచ్చిన తర్వాత ఇప్పుడు అరెస్టు చేయడం అక్రమమని ఆరోపించారు. సుప్రీంకోర్టు చెప్పిన మాట వినలేదు కనుక, అధికారల్ను ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. శుక్రవారం వచ్చి కవితను ఉద్దేశపూర్వకంగా కేంద్రం అరెస్ట్ చేయించిందని కేటీఆర్ ఆరోపించారు. సోదాలు ముగిసిన తర్వాత కూడా కవిత ఇంట్లోకి రావద్దు అంటూ హుకూం ఎలా జారీ చేస్తారంటూ మండిపడ్డారు.

# జగనన్న ఇంతగా దిగజారుతాడని అనుకోలేదు

పిలిపించుకున్న వారే హంతకులకు రక్షణ కల్పిస్తున్నారు. చిన్నాన్న వైఎస్ వివేకా మరణంతో ఎక్కువగా నష్టపోయింది చిన్నమ్మ సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె సునీత. బాధితులకు భరోసా ఇవ్వాలన్న ఆలోచన లేకపోగా ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటివరకూ హత్య చేసిన, చేయించిన వారికి శిక్ష పడలేదు. చిన్నాన్న చివరి క్షణం వరకూ వైసీపీ కోసమే పని చేశారు. అలాంటి వ్యక్తిపై నిందలు వేస్తారా.? సాక్షిలో పైన వైఎస్ ఫోటో కింద ఆయన తమ్ముడి వ్యక్తిత్వంపై నిందలు వేశారు. జగనన్నా అద్దం ముందు నిల్చొని ప్రశ్నించుకోండి. మీ మనస్సాక్షి ఏం చెబుతుందో వినండి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన తోబుట్టువుల కోసం ఏం చేశారో మీకు తెలియదా.? ఆయన వారసుడిగా మీరేం చేశారు. ఇది ఆస్తి, అంతస్తు కోసం జరుగుతున్న పోరాటం కాదు. న్యాయం కోసం పోరాటం. ప్రజలంతా ఓ నిర్ణయం తీసుకోవాలి.' అంటూ షర్మిల వ్యాఖ్యానించారు. 'వైఎస్ వివేకా ఒక మంచి మనిషి. వివేకాది అద్భుతమైన వ్యక్తిత్వం. సునీత నేను కలిసే పెరిగాం. చిన్నాన్న నన్ను ఆఖరిగా కలిసినప్పుడు ఎంపీగా పోటీ చేయాలని అడిగారు. నేను వద్దన్నా వినకుండా నన్ను ఒప్పంచి మరీ వెళ్లారు. ఆయన చనిపోయి 5 ఏళ్లు గడించింది. ఆయన మరణం ఇప్పటికీ నమ్మలేని నిజం. రాజకీయ విష సర్పాల కోరల్లో చిక్కుకుని దుర్మార్గపు పాలన చక్రాల కింద నలిగి న్యాయం కోసం, ధర్మం కోసం పోరాటం చేస్తున్న ఓ నిప్పులాంటి నిజం. వివేకా హత్య కేసులో నిందితులకు ఇప్పటికీ శిక్ష పడలేదు. అంతటి వ్యక్తికే న్యాయం జరగలేదంటే, సమాజంలో మిగతా వారి పరిస్థితి ఏంటి.? అన్నా అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణ గా ఉన్నాడు. అందుకే న్యాయం జరగలేదు. తోడబుట్టిన చెల్లెళ్లు అని చూడకుండా అవమానాలకు గురి చేసినా తట్టుకున్నాం. సునీత కుటుంబం హత్య చేసి ఉంటే మీరు ఆమెను ఎందుకు అరెస్ట్ చేయలేదు.? డాక్టర్ గా సునీతకు ఓ స్థానం ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తనకంటూ ఓ పేరు ఉంది. సునీతకు, చిన్నమ్మ కి మాట ఇస్తున్నా. ఎవరు ఉన్నా లేకున్నా వైఎస్సార్ బిడ్డ మీకు అండగా ఉంది. సునీత పోరాటానికి నేను బలం అవుతా. ఇది ఆస్తి, అంతస్తు కోసం కాదు. న్యాయం జరగాలని కొట్లాడుతున్న ఓ బిడ్డ కోసం పోరాటం. ప్రజలంతా న్యాయం పక్షాన నిలబడాలని ఓ నిర్ణయం తీసుకోవాలి. హత్యా రాజకీయాలను ఛీ కొట్టి ఓ గుణపాఠం చెప్పాలి.' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# వారిద్దరూ నాకు రెండు కళ్లు

పర్యటన సందర్భంగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ముస్లిం సామాజిక వర్గానికి ప్రభుత్వం తరఫున ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు రేవంత్ రెడ్డి. అఖిల భారత మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ చీఫ్, హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు దీనికి హాజరయ్యారు. జంటనగరాలకు చెందిన వేలాది మంది ముస్లింలో ఇందులో పాల్గొన్నారు. వారిని ఉద్దేశించి మాట్లాడారు రేవంత్ రెడ్డి. తమ ప్రభుత్వం ముస్లింలకు అమలు చేస్తోన్న నాలుగు శాతం రిజర్వేషన్‌ను తొలగిస్తానంటూ హైదరాబాద్ పర్యటన సందర్భంగా అమిత్ షా చెప్పారని, అది ఆయన వల్ల కాదని తేల్చి చెప్పారు. ముస్లింల రిజర్వేషన్‌ను తొలగించడం ప్రధాని మోదీ వల్ల గానీ, అమిత్ షా వల్ల గానీ కాదని స్పష్టం చేశారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కోసం దేశ అత్యున్నత న్యాయస్థానంలో పోరాడామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. దాన్ని కాపాడే బాధ్యత కూడా తమదేనని అన్నారు. తమది సెక్యులర్ ప్రభుత్వమని, అందరినీ కలుపుకొని వెళ్తుందని వ్యాఖ్యానించారు. మతం పేరుతో విడగొట్టబోమని చెప్పారు. హిందువులు, ముస్లింలు తనకు రెండు కళ్లలాంటి వారని అన్నారు రేవంత్ రెడ్డి. అన్ని రంగాల్లోనూ తెలంగాణలో పురోగమించేలా, దేశంలోనే అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సామాజిక వర్గానికి విజ్ఞప్తి చేశారు.

## కౌతాళంమండలంలో

# రైతుల ఎద్దుల సంబరాలు



కొసిగి కౌతాళం గ్రామంలో రైతన్నలు ఎద్దులు సంబరాలు అంబరాలుగా జరుపుకుంటున్నారు ఇక్కడికి వచ్చేసిన చుట్టుపక్కల రైతులు గ్రామ ప్రజలు అందరూ ఎద్దుల సంబరాలు చూసి ఆనంద పడుతున్నారు. తగిన బహుమతులు మొదటి బహుమతి 25000 రెండవ బహుమతి 20,000 మూడవ బహుమతి 15000 నాలుగవ బహుమతి 10000 ఐదవ బహుమతి 5000 ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని రైతులందరూ సంతోషంగా జరుపుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా ఒంటిమిట్ట శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలు

**- ఏప్రిల్ 22న స్వామివారి కల్యాణం - టీటీడీ జేఈవో వీరబ్రహ్మం**

**తిరుపతి :** వైఎస్ఆర్ జిల్లా ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 16వ



తేదీ నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని టిటిడి జేఈవో వీరబ్రహ్మం చెప్పారు.బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం ఆయన అధికారులతో కలసి క్షేత్రస్థాయిపరిశీలన, సమీక్ష జరిపారు.అనంతరం జేఈవో మీడియాతో మాట్లాడుతూ, ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఏప్రిల్ 22వ తేదీ శ్రీ కోదండరాముడి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో ఇప్పటికే సమీక్ష జరిపి అనేక సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాలకు, స్వామివారి కల్యాణానికి హాజరయ్యే భక్తులకు ఏ అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. నెలరోజుల ముందు నుంచే టీటీడీ ఈ పనులను ప్రారంభించిందని వీరబ్రహ్మం తెలిపారు. కల్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేయాల్సిన గ్యాలరీలు, వాటిలోకి భక్తులను అనుమతించాల్సిన విధానం, భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష జరిపామన్నారు. గ్యాలరీల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. కల్యాణ వేదిక అలంకరణ, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా భక్తులను ఆకట్టుకునేలా నిర్వహిస్తామన్నారు. కల్యాణానికి హాజరయ్యే భక్తులందరికీ ముత్యాల తలంబ్రాలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టీటీడీ చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, ఎస్టేట్ ఆఫీసర్ గుణభూషణ రెడ్డి ,డిప్యూటీ ఈవోలు నటేష్ బాబు, ప్రశాంతి, అదనపు ఆరోగ్యాధికారి డాక్టర్ సునీల్ పాల్గొన్నారు.

# కొల్లు రవీంద్ర దగాకోరు

**మచిలీపట్నం** దొంగపట్టా ఇచ్చిన దొంగ, మోసగా డు?..దగాకోరు..కొల్లు రవీంద్ర అని ధ్వజమెత్తారు పేర్ని నాని. పేర్ని నాని బతికి ఉన్నంత కాలం పేదొడు దర్జాగా, ధైర్యంగా బ్రతుకుతారు. అలానే బ్రతి కిస్తానని పేర్నినాని వ్యాఖ్యానించా రు.గడచిన రెండు రోజులుగా కొల్లు రవీంద్ర ఓటమి భయంతో అధికారు లను బెదిరిస్తూ అవాకులు చవాకులు పెలుతున్నరు అని ఘాటుగా వ్యాఖ్యా నించారు పేర్ని నాని. బలరాంపేట వడ్డెర బస్తీలో పార్కు స్థలం కమ్యూ నిటీ హాల్ ఇచ్చి రోజువారి కూలి చేసుకునే మా వడ్డెర సోదరులను మోసం చేశావని, అధికారం లో ఉన్న లేకపోయినా పేర్ని నాని, పేర్ని కృష్ణ మూర్తి పేద, మధ్యతగతి ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తులు అని ఆయన మండిపడ్డారు.

# యుద్ధ ప్రాతిపదికన గ్రేటర్ పరిధిలోని నిర్మాణలు తనిఖీ చేయాలి

**- వాన నీటి గుంటలు లేని వాటిపై చర్యలు తీసుకోవాలి**

**- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ డిమాండ్**

**హైదరాబాద్ :** నిబంధనల మేరకు వర్షపు నీటి గుంటలు ఏర్పాటు చేయని నిర్మాణాలు గుర్తించేందుకు తక్షణమే అధికారులు గ్రేటర్ పరిధిలోని అన్ని నివాసప్రాంతాలు తనిఖీ చేయాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ డిమాండ్ చేసింది. నీటి ఏద్దది సమస్యలు బెంగుళూరులో ఏర్పడుతున్నాయని హైదరాబాద్ లో అసమస్య రాకుండా ఉండేందుకు ఈ తనిఖీలు ఉపయోగపడతాయని కౌన్సిల్ అధ్యక్షులు రంగయ్య, జాతీయ సలహాదారు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యుద్ధ ప్రాతిపదికన వర్షపు నీటి గుంటలు ఏర్పాటు చేస్తే ఎప్పుడు వర్షం పడినా భూగర్భ జాలాలు పెంచుకునేందుకు అవకాశముంటుందని పేర్కొన్నారు. అధికారులు అలసత్వం విడనాడి తనిఖీలు చేయాలని, అవసరంఅయితే ప్రభుత్వ నిధులు వెచ్చించి తర్వాత భవన యజమానుల వద్ద రాబట్టాలని డిమాండ్ చేశారు. బెంగుళూరు నీటి ఎద్దడి హాహాకారాలు హైదరాబాద్ కు వినపడుతున్నాయని ఆ పరిస్థితి నగరానికి రాకూడదు అనుకుంటే ప్రభుత్వం అధికారులను సమాయత్తం చేయాలని సూచించారు.

# హోటళ్ళు బియ్యం చెక్ చేసుకోవాలి:పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిటీ

**రంగా రెడ్డి :** బాస్మతి నా మరొకటా అన్న విషయం లో స్పష్టత కోసం హ్వటల్ యాజమాన్యాలు బియ్యం నాణ్యత పట్ల అప్రమత్తంగా ఉండాలని,ముఖ్యంగా బియ్యం ను పరిశీలించి మరీ కొనుగోలు చేయాలని వినియోగ దారుల వ్యవహారాలు,పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ డి టి మాచన రఘునందన్ స్పష్టం చేశారు.శుక్రవారం నాడు రఘునందన్ వినియోగ దారుల దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ..హోటల్ వారికి ఈ మేరకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..ఇటీవల మైలార్ దేవ్ పల్లి లో జరిపిన తనిఖీ ల్లో ఓ బియ్యం గిడ్డంగి పై అనుమానాలు కలిగాయన్నారు.ఈ మేరకు అటు వినియోగదారులు ఇటు హోటల్ వ్యాపారం చేసే వాళ్ళు బాస్మతి బియ్యం దిగుమతి పై ఓ కన్నేసి ఉంచాలని సూచించారు.బియ్యం ను దిగుమతి చేసుకుంటున్న పలు బడా హోటళ్లు,తమకు సరఫరా అవుతున్న బియ్యం లో నాణ్యత ఎంత అన్న విషయం పై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయ పడ్డారు.ఆయా బిజినెస్ హోటళ్ళ లో స్టోర్ మేనేజర్ లు బియ్యం నాణ్యత పై పెద్దగా దృష్టి సారించే అవకాశం ఉన్నా..లేక పోయినా..హ్వటల్ యాజమాన్యాలు, నిర్వాహకులు ఒకింత శ్రద్ధ పెడితే ..వినియోగదారుల్లో. చైతన్యం పెరిగింది అని భావించి, బియ్యం అక్రమాలకు ఆస్కారం కలగదన్నారు.

# మంచి సినిమా అయితే ఆడుతుంది


## సౌత్..నార్త్ తేడా లేదన్న బన్నీ




మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్టీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్ధాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుందని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ,

# హ్యాష్ ట్యాగ్ వాడకంలో ప్రభాస్ రికార్డ్

ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొందనుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.




# ఆనంద్ దేవరకొండ బర్త్‌డే

**- డ్యూయెట్ సినిమా నుంచి లుక్ విడుదల**

**- ఆనంద్ దేవరకొండ చేసిన అతి తక్కువ సినిమాలతోనే హీరోగా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు.**

రీసెంట్‌గా వచ్చిన 'బేబీ'తో బ్లాక్‌బస్టర్ హిట్‌ని సైతం సొంతం చేసుకున్నారు. కెరీర్ ప్రారంభం నుండి వైవిధ్యమైన పాత్రలను ఎన్నుకుంటూ.. హీరోగా తన రూటే సెపరేటు అనిపించుకున్న ఆనంద్ దేవరకొండ చేస్తున్న మరో విభిన్న చిత్రం 'డ్యూయెట్'. యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ 'డ్యూయెట్' చిత్రాన్ని స్టూడియో గ్రీన్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. మధుర శ్రీధర్ రెడ్డి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మిథున్ వరదరాజ కృష్ణన్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి15 శుక్రవారం ఆనంద్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా ఈ 'డ్యూయెట్' సినిమా నుండి.. ఆయన నటిస్తున్న మదన్ క్యారెక్టర్ లుక్‌ను రిలీజ్ చేశారు. మనసంతా ప్రేయసిని నింపుకున్న ప్రేమికుడిగా ఆనంద్ దేవరకొండ ఈ లుక్‌లో దర్శనమిస్తున్నారు. ఈ పోస్టర్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. త్వరలోనే ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. ఓ డిఫరెంట్ ప్రేమ కథగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా ఈ సినిమా ఉంటుందని, ఆనంద్ కెరీర్‌లో మరో మంచి చిత్రంగా నిలబడుతుందని చెబుతూ.. ఆనంద్‌కు మేకర్స్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# రామ్‌చరణ్ మూవీ పేరు అదేనా ?



స్టార్ హీరో రామ్ చరణ్- బుచ్చిబాబు కాంబోలో ఓ ప్రాజెక్ట్ రానున్న సంగతి తెలిసిందే. దీనిపై అధికారిక ప్రకటన వచ్చి చాలా రోజులైంది. దీంతో అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన వార్తను రామ్ చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి వివరాలు మార్చి 20న ప్రకటించనున్నారట. ఆరోజే పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌కు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఈ టైటిల్‌ను ఎన్టీఆర్ సినిమా కోసం బుచ్చిబాబు రిజిస్టర్ చేశారని.. ఇప్పుడు అదే పేరును రామ్ చరణ్ సినిమాకు పెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఇందులో విలన్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. కియారా అడ్వాణీ హీరోయిన్. దీని షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# నిజాం అరాచకాలకు అద్దం పట్టిన రజాకార్ చిత్రం

1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది, కానీ హైదరాబాద్‌కి మాత్రం స్వాతంత్ర్యం రాలేదు. హైదరాబాద్‌తో పాటు మిగతా తెలంగాణ ప్రాంతం నిజాంల పాలనలో వుండింది. ఖాసిం రజ్వీ నిజాం పాలనలో రజాకార్ సైన్యాన్ని ఏర్పాటు చేసి, హిందూ ప్రజలపై దాడులు చేయడమే కాకుండా.. హైదరాబాద్‌ని భారతదేశంలో విలీనం కాకుండా అడ్డుకున్నాడు. నిజాం పాలనకు, రజాకార్ సైన్యానికి తెలంగాణ ప్రజలు ఎదురొడ్డి చేసిన పోరాటమే 'తెలంగాణ విముక్తి పోరాటం'. ఖాసిం రజ్వీ స్థాపించిన రజాకార్ సైన్యం ప్రజలపై ఎటువంటి ఘాతుకాలకు పాల్పడింది, దానికి ప్రజలు ఎలా ఎదురుతిరిగారు, అప్పటి భారత ప్రభుత్వం ఎలా స్పందించింది? అనే నేపథ్యంలో తీసిన సినిమా ఇది. యాట సత్యనారాయణ దర్శకుడు, గూడూరు నారాయణ రెడ్డి నిర్మాత. చరిత్ర ఆధారంగా తీసిన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ హోం మంత్రిగా దేశంలోని సంస్థానాలను, రాజ్యాలను భారతదేశంలో విలీనం చేయడానికి ప్రయత్నం చేస్తారు. కానీ హైదరాబాద్ రాజు నిజాం మాత్రం ఒప్పుకోకుండా స్వంతత్రంగా వ్యవహరించాలని అనుకుంటాడు. ఖాసిం రజ్వీ




అతని ప్రైవేట్ ఆర్మీ అయిన రజాకార్ సైన్యంతో, అప్పటి నిజాం ప్రధాని లాయక్ అలీ ఖాన్ తో హైదరాబాద్‌ను పాకిస్తాన్ దేశం సహాయంతో తుర్కిస్తాన్‌గా మార్చడానికి ఒక కుట్ర పన్నుతాడు. అందుకు తమ రాజ్యంలోని హిందూ ప్రజలని హింసించి, వారిపై అనేకరకాలైన దాడులు చేస్తూ, వాళ్ళని మతం మార్చుకోవాల్సిందిగా ఒత్తిడి తెస్తాడు. తెలుగు, కన్నడ, మరాఠీ లాంటి అనేక భాషలను నిషేధించి కేవలం ఉర్దూ మాత్రమే ఉండాలని చట్టం తెస్తాడు. తమకి ఇష్టమొచ్చిన రీతిలో ప్రజలపై పన్నులు విధిస్తూ, ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్ సైన్యం ఒక మారణహోమాన్ని సృష్టిస్తుంది. వారికి ఎదురు తిరిగిన గ్రామాలను స్మశానవాటికలా తయారు చేస్తారు. అప్పటి భారత హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం పాలన చేస్తున్న మారణ కృత్యాలను తెలుసుకొని సైనిక చర్యకి పూనుకోవాలని అనుకుంటారు. నిజాం పాకిస్తాన్ సహాయం కోరి, భారత సైన్యం రాకుండా తెలంగాణ ప్రాంత సరిహద్దులన్నింటినీ మూసివేస్తాడు. ఇటువంటి పరిస్థితుల్లో భారత సైన్యం ఏవిధంగా హైదరాబాద్ చేరుకుంది, ఎలా నిజాం పాలనకి చరమగీతం పాడింది? తెలంగాణ ప్రజలు ఎటువంటి పోరాటం చేశారు? ఇవన్నీ 'రజాకార్' సినిమాలో చూపారు. హిందూ స్త్రీ కనపడితే చాలు అప్పట్లో ఎంత పైశాచికంగా రజాకార్ సైన్యం ప్రవర్తించారు అన్నది చరిత్ర పుటల్లో చెప్పే సత్యాలు. ఈరోజుకి మన పూర్వీకులని అడిగితే చెబుతారు. మత మార్పిడులు, అనేకరకాలైన పన్నులు, మాటవినని ప్రజలను చిత్ర హింసలకు గురిచేయడం, సజీవ దహనాలు, ఒకటేమిటి రజాకార్ సైన్యం ఒక మారణహోమం సృష్టించింది. అవన్నీ దర్శకుడు వెండితెరపై కళ్ళకు కట్టినట్టుగా చూపించాడు. తెలంగాణ ప్రజలనుండి ఒక్కొక్క నాయకుడు రజాకార్ సైన్యానికి ఎదురొడ్డి నిలబడటం, ప్రజాసమీకరణ చేయడం, చివరికి సైన్యం చేతిలో ఓడిపోవటం, అవన్నీ దర్శకుడు చక్కగా చూపించగలిగాడు. అలాగే భైరాన్ పల్లె గ్రామ వాసుల సాయుధ పోరాటం.. ఈశ్వరయ్య, గండయ్య టీమ్ నిజాం ప్రభువుపై బాంబు దాడి, ఇవన్నీ బాగుంటాయి. ఇది అందరికీ తెలిసిన కథే అయినా, కమ్యూనిస్టుల పాత్ర కూడా కీలకం. మొత్తం మీద దర్శకుడు యాట సత్యనారాయణకి కథపై పట్టుతో వున్నది వున్నట్టుగా తీసి చూపించడంలో కృతకృత్యులయ్యారు. ఇక నటీనటుల విషయానికి వస్తే ఖాసిం రజ్వీ పాత్రలో రాజ్ అర్జున్ ఆ పాత్రలో జీవించేశాడనే చెప్పాలి. హావభావాలు, అతని నటన, అసలు నిజంగా ఖాసిం రజ్వీ తెరమీద కనిపించాడు అన్నంత అద్భుతంగా పోషించారు. అతని చేత అంతలా చేయించిన దర్శకుడిని ప్రశంసించాలి. అలాగే




నిజాంగా మకరంద్ దేశ్ పాండే ఆ పాత్రలో ఒదిగిపోయాడు. వల్లభాయ్ పటేల్‌గా రాజ్ సప్రూ మంచి ప్రతిభ కనపరిచాడు. జాన్ విజయ్ నిజాం ప్రధానిగా పరవాలేదు అనిపించాడు. ఇక చాకలి ఐలమ్మగా ఇంద్రజ చేసిన పాత్ర మెరిసింది. రాజా రెడ్డిగా బాబీ సింహ ఒక ముఖ్య పాత్రలో వచ్చి తళుక్కున మెరుస్తాడు. అనసూయ పాత్ర చిన్నదే అయినా, ఒక బతుకమ్మ పాటలో కనిపించడమే కాకుండా, తరువాత వచ్చే సన్నివేశంలో చేసిన నటన హైలైట్ అని చెప్పాలి. నటి వేదిక సంతవ్వగా కనబడుతుంది. ప్రేమ కూడా ఒక మంచి పాత్ర చేసింది. ఇలా నటీనటులు అందరూ ఎంతో చక్కగా నటించబట్టి సినిమా ఎంతో ఆసక్తికరంగా సాగిందని చెప్పాలి. నిజాం పాలనకు, ఖాసిం రజ్వీ తన రజాకార్ సైన్యంతో చేసిన మతోన్మాద మారణ హోమానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు ఎటువంటి సాయుధ పోరాటం చేశారు, ప్రజలు ఎలా తిరగబడ్డారు అనేది చరిత్ర పుటల్లో, పుస్తకాల్లో వున్న కథకి అద్భుతమైన తెర రూపం ఇచ్చాడు దర్శకుడు యాట సత్యనారాయణ.

# వెంకటేశ్ ఇంట పెళ్లి సందడి



టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. ఆయన రెండో కుమార్తె హయ వాహినికి విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడితో వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మెహందీ వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనికి



సంబంధించిన ఫొటోలను నమ్రతా శిరోద్కర్ షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు.గతేడాది అక్టోబర్‌లో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు పెళ్లికి కూడా టాలీవుడ్ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. రామానాయుడు స్టూడియో ఈ వివాహానికి వేదిక కానున్నట్లు సమాచారం. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు పిల్లలు. ఆశ్రిత, హయ వాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.

# అధికారం ఎక్కడో
# దానం నాగేందర్ అక్కడేనా.?



- అధికారంలో లేకపోతే దానంకు నిద్ర పట్టదా.?
- దండాలు బయటకు వస్తాయనా.? అధికార పార్టీలో నే దానం ఉంటాడా.?
- రాజకీయ విలువలకు తిలోదకాలు ఇస్తున్న నాయకులను ఏమనాలో
- ఇలాంటి నాయకులతో ప్రజలకు ఎప్పుడు పరేషాన్
- మంత్రి పదవి వస్తాదన్న ఆశతో పార్టీ మారతారా.?



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నమ్ముకున్న సిద్ధాంతాలను పార్టీలను పక్కనపెట్టి అధికారం ఎక్కడుంటే అక్కడే తాను ఉంటాడని మరోసారి నిరూపించుకోబోతున్నారా.? ఖైరతాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికార పార్టీలో లేకపోతే దానం నాగేందర్ కు నిద్ర పట్టదా.? అధికారం ఎక్కడుంటే అక్కడే దానం నాగేందర్ ఉంటాడా.? మరి దానం నాగేందర్ కు అధికార పార్టీలో ఉండాలని కోరిక ఆకాంక్ష అంత ఎందుకు.? తాను చేసిన తప్పిదాలు బయటపడతాయని, వాటి నుండి తప్పించుకోవడానికి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడమే దానం నాగేందర్ ముఖ్య లక్షమా.?

తెలంగాణ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఉంటూ తెలంగాణ ఉద్యమాన్ని అణిచి వేయాలని చూసిన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా యువకులు వెనకడుగు వేయలేదని లాఠీలతో కొట్టిచ్చిన తూటాలను పేల్చిన తెలంగాణ ఉద్యమంలో వెనకడుగు వేయని తెలంగాణ ఉద్యమ వీరులు ఎంతోమంది ఉన్నారని అలాంటి సమయంలో అధికార పార్టీ కాంగ్రెస్ లో ఉంటూ తెలంగాణ ఉద్యమ నాయకులను ఎన్నో విధాలుగా బాధపెడుతూ హింసించి ఉద్యమాన్ని అణిచివేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అయిన కూడా అవన్నీ పక్కనపెట్టి తెలంగాణ ఉద్యమకారుల విలువలకు తిలోదకాలు ఇచ్చి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు దానం నాగేందర్ ని పార్టీలో తీసుకొని ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గౌరవించి ఎమ్మెల్యేగా గెలిపించుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుంది. ఇప్పుడు అధికారం కూలిపోగానే అధికారంలో కాంగ్రెస్ పార్టీ రాగానే అధికారంలో ఉండాలన్న ఆకాంక్షతో 100 రోజుల్లోపే పార్టీ మారాలన్న యోచనలో దానం నాగేందర్ ఉన్నట్లు గుసగుసలు మొదలయినాయి. ప్రజా సేవ చేస్తానికి చెప్పుకోవడమే తప్ప చేసింది ఎక్కడ లేదని అధికారంలో ఉన్న పార్టీతోనే ఉంటే తాను చేసిన వ్యాపారాలు ఎక్కడ బయటపడకుండా ఉండడానికి అధికార పార్టీలో ఉండాలనుకునే ఊసరవెల్లి నాయకులకు ప్రజలే గట్టిగా బుద్ధి చెప్తారని ప్రతిపక్ష నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఇలాంటి నాయకున్ని ప్రజలు నమ్మవద్దని అధికారమే లక్ష్యంగా తాము ఉంటున్నారని, కష్టకాలంలో ఉన్న పార్టీని వీడి అధికారంలో పార్టీలో చేరుతున్నారు అంటే అలాంటి నాయకుల విలువలు ఏమిటో అర్థమవుతుందని ప్రజలు అంటున్నారు. మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ టికెట్ తీసుకొని అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి వారు చాలామంది ఉన్నారు. దానం నాగేందర్ కు టికెట్ రాదని ప్రచారం జరిగిన చివరి నిమిషంలో టికెట్ రావడం గ్రేటర్ హైదరాబాద్ లో ఏ పార్టీ విజయం సాధించక పోయినా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది అయినా చాలామంది ఎమ్మెల్యేలు పార్లమెంట్ ఎలక్షన్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ తీర్థం తీసుకోవడానికి తమ కార్యాచరణలను ముందుగానే రూపొందించుకొని పార్లమెంట్ ఎన్నికలలో అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసి అభ్యర్థులను గెలిపించే యోజనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

ప్రజాప్రశ్న EFFECT

# స్పందించిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు

- స్కైవే పైనడవాలని అవగాహన కల్పించిన ట్రాఫిక్ పోలీసులు
- భారీ గేట్లు ఏర్పాటు చేసి స్కైవే పై నుండి వెళ్లాలని సూచిస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకట్ రెడ్డి


ప్రజాప్రశ్న
అలంకార ప్రాయంగా
ఉప్పల్ స్కైవే

**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ స్కైవే ను ఉపయోగించకుండా ప్రజలు రోడ్లపైనే నడపడంతో ప్రమాదాల బరిన పడుతున్నారని



ప్రజా ప్రశ్న దినపత్రికలో అలంకారపరంగా ఉప్పల్ స్కై వే అనే కథనం ప్రచురించిన సందర్భంగా ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు స్పందించి ప్రజలకు అవగాహన కల్పించి స్కైవే పై నడవాలని రోడ్డు దాటవద్దని, ప్రమాదాలకు గురి కావద్దని, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డివైడర్లను ఏర్పాటు చేసి పోలీసులకు సహకరించాలని, స్కై వైపై నుండి నడవాలని, అడ్డదిడ్డంగా ఎవరు రోడ్డు దాటుద్దని, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ప్రతి ఒక్కరు సహకరించాలని స్కై వేఞు సద్వినియోగం చేసుకోవాలని ఉప్పల్ ట్రాఫిక్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు.




# ఆ చెరువులను మింగిందెవరు.?

- సర్వే నెంబర్ 115 లో ఉన్న చెరువు ఉందా.?
- ఉండాల్సినవి ఎన్ని.. ఉన్నవి ఎన్ని.?
- సూత్రదారులు, పాత్ర దారులు ఎవరు.?
- చెరువులను చెరబట్టిన నాయకులెవ్వరు.?

**త్వరలో సంచలన చెరువు ఖబ్జా కథ...**




# సీఎం సెక్యూరిటీ నంబర్ ప్లేట్ల మార్పు

### టిఎస్ స్థానంలో టిజి తగిలింపు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణలో శుక్రవారం నుంచి వాహనాల నెంబర్ ప్లేట్లను టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌కి సైతం అధికారులు నెంబర్ ప్లేట్లను మార్చారు. సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి వెహికిల్స్ కు టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి వాటి స్థానంలో టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను బిగించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీ మార్చివేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ నెంబర్లు రానున్నాయి. అయితే టీజీ సీరీస్ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు మాత్రమే తప్పనిసరి చేయగా పాత వాహనాలకు మాత్రం పాత నెంబర్లే కొనసాగనున్నాయి.

# బిఎస్పీకి రెండు ఎంపి స్థానాలు

- నాగర్ కర్నూలు, హైదరాబాద్ కేటాయింపు
- నాగర్ కర్నూలు నుంచి ప్రవీణ్ కుమార్ పోటీ
- ఇరు పార్టీల అంగీకారంతో కెసిఆర్ ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తు కుదరింది. రెండు సీట్లలో బిఎస్పీ పోటీచేయనుంది. ఈ మేరకు ఇరు పార్టీల మధ్య పొత్తు ఖరారయింది. ఇందులో భాగంగా బీఎస్పీకి రెండు పార్లమెంటు స్థానాలు కేటాయించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. నాగర్‌కర్నూల్, హైదరాబాద్ ఎంపీ స్థానాలను బీఎస్పీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో బీఆర్ఎస్ పోటీచేయనుంది. ఇప్పటికే 11 ఎంపీ స్థానాలకు తమ అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని రెండు పార్టీలు నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు బిఎస్పీ అధినేత్రి మాయావతి కూడా అంగీకరించింది. ఈ నెల 5న బీఆర్ఎస్ అధినేతతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కూడా సుదీర్ఘంగా చర్చించినట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా చర్చించుకున్నారు. కేవలం ఓట్లు, సీట్ల కోసమే కాకుండా భవిష్యత్తులో కూడా కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చారు ఈ సందర్భంగా రాష్ట్రంలో బీఎస్పీతో కలిసి పనిచేసేందుకు బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి అభ్యంతరంలేదని కేసీఆర్ స్పష్టంచేశారు. ఈ ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని భారత్ రాష్ట్ర సమితి, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ నిర్ణయించాయి. ఈ మేరకు సీట్ల పంపకాలు కూడా పూర్తి చేసుకున్నాయి. ఇప్పటికే గులాబీ పార్టీ 11 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఇప్పుడు రెండుస్థానాలను బీఎస్పీకి ఇచ్చింది. అంటే ఇంకా నాలుగు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది. పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పోటీ చేస్తారు. హైదరాబాద్‌లో ఎవరన్నది బిఎస్పీ ప్రకటించాల్సి ఉంది. ఇక్కడ బీఆర్ఎస్ నేతలు బీఎస్పీకి సహకరిస్తారు. మిగతా 15 స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు పోటీ చేస్తారు. ఇప్పటి వరకు ప్రకటించిన బీఆర్ఎస్ అభ్యర్థుల్లో చేవెళ్ల– కాసాని జ్ఞానేశ్వర్, వరంగల్– కడియం కావ్యజహీరాబాద్– గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్– బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఖమ్మం– నామా నాగేశ్వర్‌రావుమహబూబాబాద్– మాలోత్ కవిత, కరీంనగర్– బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి– కొప్పుల ఈశ్వర్‌మహబూబ్‌నగర్– మన్నె శ్రీనివాస్ రెడ్డి, మల్కాజ్‌గిరి– రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్– ఆత్రం సక్కులను ప్రకటించారు. ఈ చర్చల్లో భాగంగానే నాగర్ కర్నూలు బీఆర్ఎస్, బీఎస్పీ ఉమ్మడి అభ్యర్థిగా తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పోటీ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని తాము గౌరవిస్తున్నామని నాగర్‌కర్నూలు బీఆర్ఎస్ నేతలు ప్రకటించారు. బీఎస్పీ విజయం కోసం అందరం కలిసి కృషి చేస్తామన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి, హక్కులు కాపాడుకోవడానికి ఈ పొత్తు దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. వంద రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామన్నారు. రుణమాఫీని అటకెక్కించిందని... రుతుభరోసా ఆగిపోయిందన్నారు. మహిళలకు నెలకు రూ.2500, నిరుద్యోగులకు రూ.4000 భృతి పథకాల ఊసెత్తడం లేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం భర్తీచేసిన 30 వేల ఉద్యోగాలకు నియామకపత్రాలు అందజేసి తామే ఇచ్చినట్లు కాంగ్రెస్ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సాగునీళు ఆగిపోయాయని.. తాగునీళ్లకు కరువొచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల మధ్య సమన్వయం లేదన్న బీఆర్ఎస్ నేతలు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమ వుతుందని ఆరోపించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఓ ప్రకటనలో ... మంత్రులు, ముఖ్యమంత్రి పరస్పర విరుద్ధ ప్రకటనలతో ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. పదేళ్లలో పచ్చబడ్డ పాలమూరు మళ్లీ భీడు భూములతో దర్శనమిస్తుంది. కరెంటు కోతలతో రైతులు తల్లడిల్లు తున్నారు. అర్ధరాత్రి కరెంటు కోసం రైతులు పాట్లు పడుతున్నారు. కాంగ్రెస్ తెచ్చిన ఈ మార్పులను గడప గడపకూ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలి అని విమర్శించారు. 'బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రయోజనాలు కాపాడుకోగలం. నాగర్ కర్నూలు ఎంపీ స్థానాన్ని గెలిపించి కేసీఆర్‌కి బహుమతిగా ఇద్దాం అని బీఆర్ఎస్ సీనియర్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588